ANDHRA JYOTI, Vijayawada Regd No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/238

Telephone 4343

సంపుటి 9 : సంచిక 118 విజయవాడ, అక్టోబరు 30, 1968 బుధవారం 6 పేజీలు : 12 పైసలు

మీ కుటుంబంలో అందరికీ కావలసిన అన్నిరకముల వస్త్రములకు.....

మెహర్ క్లాత్ షాపు
పటూరుపేట్ విజయవాడ-2
ఫోన్ 4134 & 5948

కావలెను

శ్రీలచే నిర్వహించబడు ఏకైక స్త్రీల సచిత్ర మాస పత్రిక శ్రీమతిలో ఈ క్రింది ఉద్యోగములకు స్త్రీలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

సబ్ ఎడిటర్లు, అకౌంటెంట్లు, గుమస్తాలు, టైపిస్టులు, సేల్స్ ఆర్గనైజర్లు, ప్రాంతీయ ప్రతినిధులు.

దరఖాస్తులతో సెల్ఫ్ అడ్రస్ పోస్టు కవరు జతపరచవలెను.

దరఖాస్తులు నవంబరు 6 వ తేదీకల్లా ఈ క్రింది అడ్రసుకు చేరవలెను. కృష్ణకుమారి, మేనేజింగ్ ఎడిటర్.

"శ్రీమతి" స్త్రీల సచిత్ర మాసపత్రిక,
మనీడులైను, అరండల్ పేట పోస్టు, విజయవాడ - 2.

అమెరికన్ నౌకపై చైనా గన్‌బోట్స్‌చే రాకెట్ల ప్రయోగం

హెచ్చరికను లక్ష్యపెట్టకుండా సురక్షితంగా హాంకాంగ్ రేవులో ప్రవేశం

అటకాయింపుకు పీకింగ్ విఫలయత్నం చేయడం ఇదే ప్రథమమట

వాషింగన్, అక్టోబర్ 29— హాంకాంగ్ రేవులో ప్రవేశిస్తున్న అమెరికన్ వాణిజ్య నౌకపై చైనా గన్‌బోట్స్ రాకెట్లను ప్రయోగించాయని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

రెండు చైనా గన్‌బోట్స్ అమెరికా వాణిజ్యనౌక "దండర్ హెడ్"ను లిమా కాల్వలో నిలుపులు చేయవలసిందిగా హెచ్చరించాయని వాటి హెచ్చరికను లక్ష్యపెట్టకుండా ఆ నౌక హాంకాంగ్ రేవులో నిన్న ప్రవేశించిందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వివరించారు.

అమెరికా నౌక చైనా గన్‌బోట్స్ ఆదేశాలను లక్ష్యపెట్టకుండా ప్రయాణాన్ని సాగించడంతో చైనా గన్ బోట్స్ రాకెట్లను ప్రయోగించిన అనంతరం ఆ దృశ్యమయ్యాయి.

ఇట్టి సంఘటన జరగడం ఇదే ప్రథమం.

సెంట్రల్ యూరప్‌లో బలాబలాల పరిస్థితి

మారినట్టు నాటో కమాండర్ ప్రకటన

వాషింగన్, అక్టోబరు 29— చెకోస్లొవాకియాపై వార్సా దళాలు రాత్రిలోదాడి. చెక్ భూభాగంపై సోవియెట్ దళం ఉనికి దృష్ట్యా, సెంట్రల్ యూరప్‌లో బలాబలాల పరిస్థితి పశ్చిమ రాజ్యాలకు అననుకూలంగా మారినట్టు నాటో సుప్రీం కమాండర్ నేడు ప్రకటించారు.

హనోయ్‌కు వాషింగన్ రహస్య ప్రతిపాదనలు

ఉదార ప్రాతిపదికపై రూపొందించి, పంపినట్టు న్యూజిలెండ్ ప్రధాని సైగాన్‌లో ధృవీకరణ

సైగాన్, అక్టోబర్ 29— హనోయ్‌కు అమెరికన్ రహస్య ప్రతిపాదనలు చేసినట్టు విమాన దాడుల విరమణకు కూడా దానిలో సంసిద్ధతను వ్యక్తపరచినట్టు న్యూజిలెండ్ ప్రధాని కియత్ హాలెయోకె నిన్న సైగాన్‌లో ధృవపరచారు.

అయితే అమెరికా ప్రతిపాదనపై హనోయ్ నుంచి వచ్చిన జవాబును గురించి తనకు ఏమీ తెలియదని ఆయన అన్నారు.

ఉదారమైన ప్రాతిపదికపై ప్రెసిడెంట్ జాన్సన్ ఉత్తర వియత్నాంకు రహస్య ప్రతిపాదనలను పంపినట్టు భావించవచ్చునా అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా అవును" అని ఆయన అన్నారు.

ఈ ప్రతిపాదనల ప్రాతిపదికపై ఉత్తర వియత్నాం కాలితిపాదన సంప్రతింపులో పాల్గొనడానికి పస్పంచేందుకు అనుకూలంగా వున్నదని ఆయన అన్నారు.

న్యూజిలాండు ప్రధాని ఇంతకు పూర్వం ప్రెసిడెంట్ జాన్సన్‌తోను, కొరియన్, దక్షిణ వియత్నాంల ప్రెసిడెంట్స్‌తోను సంప్రతింపులు జరిపారు.

వైట్‌హౌస్ వైఖరి

శాంతి ప్రతిపాదనంపై వైట్‌హౌస్ మౌనంగా వున్నది

వియత్నాంలో శాంతిసాధన కృషిలో గణనీయమైన అభివృద్ధిని సాధించినట్టు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి వైట్‌హౌస్ ప్రతినిధి డాక్టర్ కిసింజర్ విరాకరించారు. న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనపై కూడా వైట్‌హౌస్, అమెరికా విదేశాంగ శాఖ కూడా వ్యాఖ్యానించడానికి నిరాకరించాయి.

హనోయ్ హెచ్చరిక

విమానదాడులను పరిమితంచడానికి విరాకరించడంలో వియత్నాం యుద్ధం సుదీర్ఘ కాలం కొనసాగడానికి పూర్తి బాధ్యతను అమెరికా వహించవలసి వుంటుందని నిన్న హనోయ్ హెచ్చరించింది.

విమాన దాడుల విరమణకు ఉత్తరవియత్నాం కొన్ని షరతులను గైకొనాలని కోరే హక్కు అమెరికాకు లేదని కూడా హనోయ్ పేర్కొన్నది.

విస్తృతిక మండలంలో వారం రోజులుగా జరిగిన యుద్ధంలో 232 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించారు. ఈ సంవత్సరంలో పెక్కు ఆయుధాలను కూడా అమెరికా సైనికులు స్వాధీన పరచుకొన్నారు.

జపాన్ ప్రధాని పదవికి ఎన్నిక

మికీ, సాటోల మధ్య పోటీ

టోక్యో, అక్టోబరు 29— జపాన్ విదేశాంగ మంత్రి శ్రీ తాకియో మికీ ప్రధాని ఎన్నికలో పోటీచేసే నిమిత్తం నేడు తన పదవికి రాజీనామా ఇచ్చారు.

ప్రస్తుతం అధికారంలో వున్న లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక నవంబర్ 27 వ తేదీన జరుగుతుంది. పాలకపక్షం అధ్యక్షుడుగా ఎన్నికైనవారు ప్రధాని పదవిని స్వీకరించడం జపాను సాంప్రదాయం.

పార్టీ అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికలలో శ్రీ సాటో, శ్రీ మికీ పోటీచేయనున్నారు. శ్రీ సాటో ప్రధాని పదవికి పోటీచేయడం ఇది మూడవ పర్యాయం.

మంత్రిపదవికి రాజీనామా విషయమై పట్టుపట్టరాదని నిన్న రాత్రి శ్రీ మికీని ప్రధాని శ్రీ సాటో కోరారు.

కాని, నాయకత్వం ఎన్నికలలో ప్రధానిలో పోటీచేయడానికి తాను నిశ్చయించుకున్నట్టు శ్రీ మికీ తెలియజేయగా, ఆయన రాజీనామాను శ్రీ సాటో ఆమోదించారు.

ఇస్లామాబాద్‌లో ఎలెక్ట్రానిక్ పరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పే నిమిత్తం పాకిస్తాన్, పశ్చిమ జర్మనీల మధ్య ఒప్పందం కుదిరినట్టు తెలుస్తున్నది.

"పాగాకుకు మార్కెట్లు సౌకర్యాలు కల్పించాలి"

గుంటూరు సభలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, అక్టోబర్ 29— పొగాకు రైతులకు మార్కెట్టు, తదితర సౌకర్యాలు కలుగచేయలేనప్పటికి, కేంద్ర ప్రభుత్వం ఎక్సయిజ్ సుంకాన్ని విధించడం అనుచితమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడిక్కడ స్పష్టంచేశారు.

పొగాకు రైతుల, వ్యాపారుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఈనాడు రైతు పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా వున్నదని తెలిపిన అన్నారు

మార్కెట్టు సౌకర్యాలు లేని పంటలను పండించడం వల్ల రైతుకు ప్రయోజనం కలుగుటని ఆయన ప్రశ్నించారు.

ఎక్సయిజ్ నిబంధనలవల్ల రైతులకు చిక్కులే కాని ఎట్టి ప్రయోజనం చేకూరడం లేదని ఆయన అన్నారు,

రైతులకు చిక్కులు కల్పించడానికి కేంద్ర మంత్రి పదవి చేపట్టలేదని. ఆ సమస్యల పరిష్కారానికి తమ శాయశక్తులా కృషి చేయగలనని ఆయన అన్నారు,

రైతు సమస్యలను పరిష్కరించడాలకు అధికోత్పత్తిని చేయవలసిందిగా కోరే నైతిక హక్కు ప్రభుత్వానికి ఉన్నదని శ్రీ తిమ్మారెడ్డి ఉద్ఘాటించారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ టి. మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు

(మిగతా 4 వ పేజీలో)

కీన్యా ఆర్థికాభివృద్ధి మంత్రి సతీమణి శ్రీమతి పమేలా మొబాయా మొన్న ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధిని కలుసుకున్నప్పటి చిత్రం

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికల ధోరణి

కాంగ్రెసుకు అనుకూలంగా ప్రజాభిప్రాయం మారినట్టు పరిశీలకుల అంచనా

పార్టీ వ్యతిరేకశక్తుల కారణంగా ఆశించిన మేరకు విజయం సాధించలేదని కరుణానిధి వివరణ

మద్రాసు, అక్టోబర్ 29— ఎన్నికల ఫలితాలను నిన్న ప్రకటించడంతో నగరంలో చెదురుమదురుగా స్వల్పమైన సంఘర్షణలు పెక్కు జరిగాయి

కత్తిపోట్లకు గురైన అయిదుగురితోసహా పదిమందిని ఆసుపత్రిలో చేర్చారు,

కొత్తగా ఎన్నికయిన సిటీ కార్పొరేషన్ కౌన్సిల్‌లో మహిళ లెవరులేరు.

ఏడుగురు మహిళలు పోటీ చేశారు. వారిలో ఇద్దరు కాంగ్రెసు, ఒకరు డి.ఎం.కె. ఇద్దరు, ఇండిపెండెంట్స్ పోటీ చేసిన మహిళలందరు ఓడిపోయారు,

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెసుకు అనుకూలంగా కొట్టి మార్పు స్పష్టంగా కన్పించింది. మొత్తం 120 సీట్లలోను 52 కాంగ్రెసుకు లభించాయి.

డి. ఎం. కె. స్వతంత్ర. ఇతరపార్టీలు కలసి ఐక్యంగా ఎన్నికలలో పోటీ చేసిన వ్వటికి కాంగ్రెసు 52 సీట్లలో గెలుపొందడం గణనీయమైన విజయంగా పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రజాభిప్రాయం కాంగ్రెసు వైపుకు మళ్ళిందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నట్టు తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటొక ప్రకటనలో పేర్కొన్నారు.

డి. ఎం. కె. ఆశించినట్టుగా విజయాన్ని సాధించలేదు, డి. ఎం. కె. 56 సీట్లలో గెలుపొందింది, ఐక్య సంఘటనకు మొత్తం 120 సీట్లలోను 68 సీట్లువచ్చాయి. ఐక్యసంఘటనకు పూర్తి మెజారిటీ వచ్చింది.

తమ పార్టీ ఆశించినంతగా విజయాన్ని పొందలేదని డి. ఎం. కె. నాయకులు శ్రీ కరుణానిధి అంగీకరించారు. తమ పార్టీకి ఇంకా హెచ్చు స్థానాలు వచ్చి వుండేవని. అయితే కొన్ని వర్గాలు పార్టీ వ్యతిరేక చర్యల దృష్ట్యా ఆశించిన మేరకు ఫలితాలు చేకూరలేదని ఆయన అన్నారు, డి. ఎం. కె. అభ్యర్థులకు పోటీగా 28 డి. ఎం. కె. తిరుగుబాటుదారులు పోటీచేశారని. అయితే వారిలో ఎవరూ గెలుపొందలేదని ఆయన వివరించారు.

వీరి పాత్ర తమకు పెక్కు స్థానాలలో పరిస్థితి కాంగ్రెసుకు అనుకూలంగా మారినదని అన్నారు. రాధాకృష్ణనగర్‌లో డి. ఎం. కె. అధికార అభ్యర్థికి 3774 ఓట్లు, తిరుగుబాటు అభ్యర్థికి 1, 349 ఓట్లు, గెలుపొందిన కాంగ్రెసు అభ్యర్థికి 4, 143 ఓట్లు వచ్చాయని ఆయన వివరించారు.

కొత్త కౌన్సిల్ వచ్చే ఒకటవ తేదీన సమావేశం కానున్నది.

పార్టీల బలాబలాలు : డి.ఎం.కె : 56 కాంగ్రెసు : 52 ముస్లింలీగ్ : 7 స్వతంత్ర 3 మితవాద కమ్యూనిస్టుపార్టి : 1 అతివాద కమ్యూనిస్టు పార్టి : 1

సోయజ్-3 రోదసీ నౌక

యాత్ర కొనసాగింపు

మాస్కో, అక్టోబర్ 29— సోవియెట్ రోదసీ యాత్రికుడు జార్జి బెరెగొవాయ్ తన సోయజ్-3 నౌకలో నేడు భూప్రదక్షిణం చేయడాన్ని కొనసాగించాడు.

అతడు ఇంకా ఎంతకాలం రోదసీ యాత్ర జరుపనున్నదీ. ఎట్టి విన్యాసాలు నిర్వహించనున్నదీ మొదటప్రాయంగానైతే తెలియరాలేదు.

కర్నల్ బెరెగొవాయ్ రోదసీ యాత్రను ప్రారంభించి నేటికి నాలుగు రోజులు అయింది,

తాను ఉల్లాసంగా ఉన్నట్టు, తన రోదసీ నౌక సక్రమంగా పని చేస్తున్నట్టు నేటి ఉదయం కర్నల్ బెరెగొవాయ్ వర్తమానం పంపాడు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— ఇండియాతో నిర్యుద్ధ సంధి కుదుర్చుకొనడానికి తన సంసిద్ధతను ప్రకటిస్తూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానించడానికి నిన్న ఇక్కడ అధికార ప్రతినిధి నిరాకరించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ రాజీనామా

హైదరాబాద్‌లో అధికారవర్గాల ధృవీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 29— ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ శ్రీ శ్రీనివాసఅయ్యంగార్ తన పదవికి రాజీనామా ఇచ్చినట్టు ఇక్కడ అధికార ప్రతినిధి ఒకరు ధృవపర్చారు.

అయితే శ్రీ కె, శ్రీనివాసఅయ్యంగారు తనపదవికి రాజీనామా యివ్వడానికి చెప్పిన కారణాల పట్ల అధికార వర్గాలు తమ ఆశ్చర్యాన్ని వెల్లడించాయి.

ఆయన రాజీనామా యిచ్చిన వార్తను ధృవపరుస్తూనే, "విశ్వవిద్యాలయ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండడానికి ప్రభుత్వాన్ని నిందించకూడద"ని ఆ వర్గాలు తెలియజేశాయి.

ఆర్థిక ఇబ్బందులు అన్ని చోట్ల సర్వసామాన్యమైనవేనని. చివరకు ప్రభుత్వం కూడ సంతోషకరమైన స్థితిలో లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. "రాజీనామాకు ఆర్థిక పరిస్థితి బాగుగాలేదని చెప్పే కారణం. బాధ్యతనుంచి తప్పించుకొనడం మినహా మరేమీకాదు"ని ఆ ప్రతినిధి అన్నారు.

శ్రీ శ్రీనివాస అయ్యంగార్ తన రాజీనామాను ఇరవై రోజుల క్రితమే చాన్సలర్‌కు పంపించారని, యిప్పుడు ఆ విషయం పరిశీలించబడుతున్నదని ఇక్కడ విచారించగా తెలిసింది.

శ్రీ అన్నాదురై

మద్రాసు, అక్టోబర్ 29— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్, అన్నాదురై నవంబరు రెండవ తేదీన న్యూయార్క్ నుంచి స్వదేశానికి బయలుదేరుతున్నట్టు ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

కేన్సర్‌కు శస్త్ర చికిత్స చేయించుకొని తిరిగి కోలుకుంటున్న శ్రీ అన్నాదురై లండన్‌లో రెండు రోజులున్న తర్వాత నవంబర్ అరవ తేదీన మద్రాసు వస్తారు.

హౌరా-పూరీల మధ్య రైలు ప్రయాణాలు

తిరిగి ప్రారంభమైనట్టు ఆగ్నేయ రైల్వే అధికారుల ప్రకటన

కటక్, అక్టోబరు 29— హౌరా-పూరీల మధ్య మామూలు రైలు ప్రయాణాలు నిన్నటి నుంచి తిరిగి ప్రారంభమైనాయి.

బెరహంపూర్-పలాసాల మధ్య రైలు మార్గానికి పడిన గండ్లను మరమ్మత్తు చేసినట్టు కలకత్తాలోని ఆగ్నేయ రైల్వే కేంద్ర కార్యాలయానికి నేటి ఉదయం అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

భారీ వర్షాల మూలంగా ఈ రైలు మార్గానికి అనేక చోట్ల గండ్లు పడిన విషయం పాఠకులకు విదితమే తూర్పు కోస్తా సెక్టర్‌లో మరమ్మత్తులన్నీ పూర్తి అయి. పరాసరి రైలు ప్రయాణాలు కొనసాగడానికి మరి కొన్ని రోజులు పట్టవచ్చునని అధికారులు తెలియజేశారు.

ఇదిఇలా ఉండగా, నేటిఉదయం కటక్‌కు అందిన సమాచారాన్ని బట్టి వరదనీరు తగ్గుముఖం పట్టినట్టు తెలుస్తున్నది.

భారీ వర్షాల మూలంగా పొంగిన చిల్కా సరస్సు కట్టలపైగా పొర్లి ప్రవహిస్తున్నదని ఇందుమూలంగా అనేక గ్రామాలు నీట మునిగాయని, పదివేల యకరాల వరి పొలాలు నీట మునిగిపోయాయని తాజాగా అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

సలుగురు కమ్యూనిస్టులకు మరణ శిక్ష

ఇండొనీసియాలో మరొక జనరల్‌పై కూడా అమలు

జకర్తా, అక్టోబర్ 29— 1965లో విఫలమయిన తిరుగుబాటులో పాల్గొన్నారనే నేరారోపణపై నలుగురు కమ్యూనిస్టు నాయకులను, తిరుగుబాటు చేసిన మరొక జనరల్ పై మరణ శిక్ష అమలుజరిపినట్టు నేడు వెల్లడించారు. అయిదుగురిని కళ్ళకు గంతలు కట్టి పైరింగ్ స్క్వాడ్ ముందు వుంచారని, పైరింగ్ స్క్వాడ్ కాల్చి వేసినట్టు తెలుస్తున్నది వీరిలో ఇద్దరికి ప్రాణ భిక్ష పెట్టవలసిందిగా ప్రెసిడెంట్ సుహార్తో ఇండొనీసియా ప్రెసిడెంట్ సుహార్తోకు విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞప్తిని కూడా మన్నించలేదు.







1968 అక్టోబర్ 30 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక శుద్ధ దశమి
దశమి : తె॥ 4-18 ధనిష్ట : సా॥ 2-34
వర్జ్యం : రా॥ 11-15 నుంచి 12 53 వరకు

• • •

1968 అక్టోబర్ 31 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
కార్తీక శుద్ధ ఏకాదశి
ఏకాదశి : తె॥ 4-32 శతభిషం: సా॥ 3-06
వర్జ్యం: సా॥ 9-47 నుంచి 11-27 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

సముచిత వైఖరి

సహనానికైనా సరిహద్దు లేదా? సామరస్యానికైనా అంతులేదా?

నాగవిద్రోహుల విషయంలో మొదటి నుంచి ఇండియా ప్రభుత్వం సహనంతోనే వ్యవహరిస్తున్నది. వారికి మాట నిలకడ లేక పోయినా — వాగ్దానాన్ని పాటించడం తెలియక పోయినా — వారు ఎన్ని దుష్కృత్యాలు చేస్తున్నా — వారితో ఏదో విధంగా సమాధానానికి రావాలని ఇండియా ప్రభుత్వం ఇంత కాలంగా ప్రయత్నిస్తూ వచ్చింది.

కాని, మన సహనాన్ని అసమర్థతగా నాగ విద్రోహులు పరిగణిస్తూ వచ్చారు. మన ఓరిమిని చేతకానితనంగా వారు అపోహపడుతూ వచ్చారు అందువల్లనే, ఒకప్రక్క కాల్పుల విరమణపై ఇండియా ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చి, మరొక ప్రక్క తమ విద్రోహ చర్యలను వారు యథావిధిగా కొనసాగిస్తున్నారు కాల్పుల విరమణ ఒప్పందం కాలపరిమితి ముగిసేముందు ఇండియా ప్రభుత్వంతో ఏదో విధంగా చర్చలు జరిపి, ఆ ఒప్పందం పొడిగింపును సాధించడం, అటు పిమ్మట తమ రహస్య కార్యకలాపాలను స్వేచ్ఛగా కొనసాగించడం వారికి అలవాటైపోయింది.

ఈ ఒప్పందం మాటున నాగవిద్రోహులు తమ దేశద్రోహ కార్యకలాపాలను తీవ్రతరం చేస్తున్నారు కూడా. ఇండియాపై అవకాశం చిక్కినప్పుడల్లా ఒక రాయి వేయాలని చైనా, పాకిస్తాన్‌లు పొంచివున్నవి కదా! వాటికి ఈ నాగ విద్రోహులు "పంచమాంగదళం"గా కానవచ్చారు. అందువల్ల, నాగవిద్రోహులు రహస్యంగా చైనా, పాకిస్తాన్‌లకువెళ్ళి అక్కడ గెరిల్లా పోరాటంలో శిక్షణ పొందడం, తిరిగి ఇండియాకు రావడం జరుగుతున్నది. అంతేకాక, చైనా, పాకిస్తాన్‌ల నుంచి రహస్యంగా ఆయుధాలను కూడా చేరవేస్తున్నారు. ఈ విధంగా చైనా, పాకిస్తాన్‌లు వెడుతున్న కొందరు నాగ విద్రోహులు మన సైన్యానికి చిక్కిపోవడం, వారు చేరవేస్తున్న ఆయుధాలు దొరికిపోవడం జరిగింది.

ఇండియా ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందానికి విరుద్ధంగా ఈ కార్యకలాపాలను కొనసాగిస్తూ నాగ విద్రోహులు మొన్న దానితో తిరిగి చర్చలకు యత్నించడం జరిగింది. అయితే, ఈసారి ఇండియా ప్రభుత్వం వారిపట్ల సాంత్వన విధానాన్ని విడనాడి, కొంచెం కరకుతనం చూపించడం ముదావహం. చైనా, పాకిస్తాన్‌లతో సంబంధాలు పెట్టుకున్న నాగ విద్రోహులతో తిరిగి చర్చలు జరిపి ప్రయోజనం లేదని ఇండియా ప్రభుత్వం వారికి స్పష్టం చేయడం సముచితంగా వున్నది. అలాగే బ్రిటిష్ పౌరసత్వత్వం స్వీకరించిన నాగ విద్రోహ నాయకుడు ఫిజో చర్చలలో పాల్గొనడానికి వీలులేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడం కూడా సమంజసంగానే వున్నది.

నాగ సమస్య ఇండియా ప్రభుత్వానికి, ఆ ప్రాంతీయులకు సంబంధించిన సమస్య దానితో జోక్యం పెట్టుకొనడానికి ఫిజో ఎవరు? అతడు బ్రిటిష్ పౌరుడు కాడా? ఇండియా ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకొనడానికి ఒక విదేశీ పౌరునికి అధికారమే మున్నది?

కాగా, చైనా, పాకిస్తాన్‌లతో నాగ విద్రోహులు సంబంధాలకు స్వస్తి చెప్పి, శాంతియుతంగా వ్యవహరించినప్పుడే వారితో తిరిగి చర్చలు జరిపే విషయం ఆలోచించగలమని ఇండియా ప్రభుత్వం స్పష్టం చేయడంలో అనౌచిత్యం లేదు చైనాతో సంబంధాలు పెట్టుకొనకూడదని హెచ్చరించినందుకు ఒక నాగ నాయకుని ఈ విద్రోహులు హత్య చేయడం జరిగింది. అంటే నాగ విద్రోహులకు చైనాతో అంతగా సన్నిహితత్వం ఏర్పడిందన్నమాట

ఏమైనా, నాగ విద్రోహులపట్ల ఇండియా ప్రభుత్వం ఇప్పటికైనా కరకుతనం చూపడం ప్రశంసనీయం. దేశ భద్రతతో చెలగాటమాడే వారిపట్ల మెతకతనం తగునా?

దేశ భద్రతకు, శ్రేయస్సుకు వ్యతిరేకంగా ఇతర దేశాలతో చేతులు కలిపేవారిని - ఫిజో అయినా, షేక్ అబ్దుల్లా అయినా-సహించరాదు. వారితో చర్చలకు అంగీకరించడంవల్ల అలాంటి శక్తులకు ప్రోత్సాహం లభిస్తుంది; ఇండియా ప్రభుత్వం అసమర్థమైనదని తీర్మానించుకొనడానికి వారికి అవకాశం కలుగుతుంది. ఇట్టి వారిపట్ల ఇకనైనా కఠినంగా — కరకుతనంతో- వ్యవహరించడం అవసరం. ఆయా సమస్యలను సమరసంగా, శాంతియుతంగా పరిష్కరించుకొనవలెనన్న దృష్టితోనే కావచ్చు-ఇంతవరకు ఇండియా ప్రభుత్వం అలాంటి శక్తులపట్ల మెత్తగా వ్యవహరించిందని చెప్పక తప్పదు. మెత్తదనానికైనా ఒక హద్దు వున్నది. హద్దు మీరితే అది మెత్తదనంగా కాక - చేతకానితనం కింద పరిగణిస్తారు. ఈ శక్తులు మన మెత్తదనాన్ని చేతకానితనంగా అపోహపడకముందే వాటికి గట్టిగా బుద్ధిచెప్పడం అవసరం.

మద్రాసు ఎన్నికలు

ప్రజాభిప్రాయానికి మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు కేవలం గీటురాయి కాకపోవచ్చు.

ప్రజాభిప్రాయం ఒక్కొక్కప్పుడు స్థానికసంస్థల ఎన్నికలలో ఒక రకంగాను, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో మరొక రకంగాను వ్యక్తమౌతూ వుంటుంది. అయినా, ఏ ఎన్నికలైనా ప్రజాభిప్రాయానికి కొంతవరకు ప్రతిబింబమని అంగీకరించక తప్పదు.

అందువల్లనే, మొన్న జరిగిన మద్రాసు కార్పొరేషన్ ఎన్నికలపట్ల అందరు ఆసక్తి ప్రదర్శించారు. మద్రాసు రాష్ట్రంలో డి.ఎమ్ కె. అధికారంలోకి వచ్చి దాదాపు 20 మాసాలైనది. ఒక ప్రభుత్వం మంచి చెడ్డలను నిర్ణయించడానికి 20 మాసాలకాలం స్వల్పమైనదే కాని దానిపట్ల ప్రజాభిప్రాయంలో మార్పురావడానికి ఈ వ్యవధి అత్యల్పమైనదికాదు ఈ 20 మాసాలకి, ఎమ్ కె. పరిపాలనపట్ల ప్రశంసలు, విమర్శలు వినిపించాయి అది అనివార్యమే కాదు లేని విశుద్ధ పరిపాలనను ప్రసాదించిందని కొందరు ప్రశంసిస్తుండగా, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించిందని మరి కొందరు ఆరోపిస్తున్నారు కాగా, ప్రభుత్వ పరిపాలనా కేంద్రమైన మద్రాసు కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలకు ప్రాధాన్యత లభించడంలో ఆశ్చర్యం లేదు.

మొత్తంమీద ఈ ఎన్నికలలో డి.ఎం.కె. మరి ఏడు రాజకీయ పక్షాలు కలిసి సమష్టిగా పోటీచేసి, కార్పొరేషన్‌లో మెజారిటీ సంపాదించాయి అయితే, ఈ ఎన్నికలలో కొన్ని గమనార్హమైన అంశాలు బయటికి వచ్చాయి. డి ఎం కె. కు చెందిన ఇద్దరు మాజీ మేయర్లు ఓడిపోయారు. మొన్నటి జనరల్ ఎన్నికలలో లోకసభకు ఎన్నికైన ఒక డి.ఎం.కె. సభ్యుడు ఈసారి కార్పొరేషన్ ఎన్నికలోనే ఓడిపోవడం గమనార్హం.

పోతే, కిందటి జనరల్ ఎన్నికలలో మద్రాసులోని పన్నెండు అసెంబ్లీ సీట్లు, రెండు పార్లమెంటు సీట్లలో ఒక్క సీటుకూడా గెలుచుకోలేకపోయిన కాంగ్రెసు బలం ఈ ఎన్నికలలో పూర్వపు కార్పొరేషన్‌లోకంటె పెరగడం మరొక విశేషం. 105 మంది సభ్యులున్న పూర్వపు కార్పొరేషన్‌లో డి. ఎం. కె. కు 56 స్థానాలు వుండేవి. ఇప్పుడు కార్పొరేషన్ స్థానాల సంఖ్య 120 వరకు పెరిగినా, విడిగా డి.ఎం.కె. స్థానాల సంఖ్య 56 మాత్రమే.

బహుశా ఇతర పార్టీలతో కలిసి పోటీ చేసినందున, డి. ఎమ్. కె. సీట్లు తగ్గివుండవచ్చు అయితే, లోగడ కార్పొరేషన్‌లో 105 సీట్లకు ఫ్రంటుకు 66 స్థానాలు వుంటే ఈసారి 120 సీట్లలో దానికి 68 స్థానాలే లభ్యమైనాయి కాగా, లోగడ 38 స్థానాలే వున్న కాంగ్రెసుకు ఈ సారి 52 స్థానాలు వచ్చాయి ఈ మేరకు కాంగ్రెసు బలం పెరిగినట్టు స్పష్టమౌతున్నది. కాంగ్రెసేతర పక్షాలన్నీ కలిసి పోటీ చేసినా, కాంగ్రెసు సంఖ్యాబలం పెరిగింది

ఇంతమాత్రాన కాంగ్రెసు పొంగిపోవలసిందిగాని, డి. ఎమ్. కె. క్రుంగిపోవలసిందిగాని ఏమీ లేకపోయినప్పటికీ, ఈ ఎన్నికలు మద్రాసునగర ప్రజాభిప్రాయాన్ని కొంతవరకు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పోకడ ఏ రూపం ధరించగలదో వేచి చూడవలసివుంది.

అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికల సంరంభం

రిపబ్లికన్, డెమొక్రాట్ అభ్యర్థుల వాగ్యుద్ధాలు

అమెరికన్ ప్రెసిడెంట్ ఎన్నికలు తేదీ (నవంబర్ అయిదు) సమీపిస్తున్నకొలదీ ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులు విస్తృత ప్రచారం ఉధృతం చేశారు. రిపబ్లికన్ అభ్యర్థి రిచర్డ్ ఎం. నిక్సన్ ఒహైయో రాష్ట్రంలో ఒక రోజంతా రైలులో సంచారం చేశారు. అమెరికాలో జనసమ్మర్దంగల రాష్ట్రాలలో ఇది ఐదవది. ఈయన పర్యటనలో ఆగిన ప్రతిచోట ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. ఇది రాజకీయంగా చాల విజయవంతమైన పర్యటనగా భావిస్తున్నారు.

బుధవారంనాడు రోజంతా ఈయన మిషిగన్ రాష్ట్రంలో విమానంలో సంచారంచేశారు. జనసమ్మర్దంగల రాష్ట్రాలలో ఇది ఏడవది.

శ్రీ నిక్సన్ తమ పర్యటనలో శాంతి భద్రతలు వంటి దేశీయ సమస్యలపై ప్రసంగించారు, తన ప్రత్యర్థిపై ఘాటైన విమర్శలు కురిపించారు.

డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి హుబర్ట్ హెచ్. హంఫ్రీకి టెక్సస్‌లో బ్రహ్మాండమైన స్వాగతం లభించింది. ఈ రాష్ట్రంలో డెమొక్రాటిక్ పార్టీలో గల విభేదాలు సమసిపోయినట్టు కనుపిస్తున్నది. అమెరికాలో జనసమ్మర్థంగల రాష్ట్రాలలో అరవది అయిన ఈ రాష్ట్రాన్ని హంఫ్రీ గెల్చుకోవచ్చునన్న ఆశాభావం బలపడుతున్నది.

దీని తర్వాత న్యూయార్క్ నగరంలో ఎన్నికల విధి నేకరణకు సోమవారం రాత్రి పెద్ద విందు జరిగింది. ఈ విందులో ఏడువున్నర లక్షల డాలర్లు విధి వసూలైంది. ఈయన కూడా తన ప్రత్యర్థి నిక్సన్‌ను తీవ్రంగా విమర్శించారు,

వాలెస్ ప్రచారం

పోతే, తృతీయ పక్షం అభ్యర్థి జార్జి సి. వాలెస్ అమెరికా మధ్య-పశ్చిమ ప్రాంతంలో ప్రచారం చేసుకొంటుండగా అల్లరి జరిగింది. మాలిన్ (ఐనినాయ్)లో జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ వాలెస్ వ్రాసుకువచ్చిన ప్రసంగం మానివేసి అల్లరి చేసిన వారిని దుయ్యబడుతూ ఘాటుగా ప్రసంగించారు, ఈ సభలో వాలెస్‌ను "జాత్యహంకారి"అని అల్లరి చేయడంలో ఆయన కోపోద్రిక్తుడై, అల్లరి చేసిన వారిని "అరాచకవాదులుగా" చిత్రించారు. ఓహ్ (ఖోష్ విస్కాన్సిన్)లో ఈయనపై కోడిగ్రుడ్లు, యాపిల్ పండ్లు పడినారు.

నవంబర్ ఐదున పోలింగ్ జరిగే వరకు ఈ ముగ్గురు అభ్యర్థులు తమ ఎన్నిక ప్రచారాలను తీవ్ర స్థాయిలో కొనసాగించగల రనుకొంటున్నారు. 13 రోజులు పోలింగు ఉన్నదనగా యునైటెడ్ ప్రెస్ ఇంటర్నేషనల్ (యు.పి ఐ) బుధవారంనాడు ప్రకటించిన నమూనా ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాలనుబట్టి మొత్తం 50 రాష్ట్రాలలో శ్రీ నిక్సన్ 34 రాష్ట్రాలు గెల్చుకొని 400 ఎలెక్టొరల్ వోట్లు సంపాదించగలరని తేలింది. ఎన్నికలలో నెగ్గాలంటే 270 ఎలెక్టొరల్ వోట్లు సరిపోతాయి. (మొత్తం ఎలెక్టొరల్‌వోట్లు సంఖ్య 538 అమెరికా కాంగ్రెసులోని మొత్తం సభ్యులు. వాషింగ్టన్ నగరపు ముగ్గురు సభ్యుల సంఖ్యతో ఇది సమంగా ఉంటుంది).

యు. పి. ఐ. పోలు ఫలితాల ప్రకారం వాలెస్ ఏడు రాష్ట్రాలలోగెల్చి 6 ఎలెక్టొరల్ వోట్లు సాధించి ద్వితీయ స్థానంలో ఉండగలరని. హంఫ్రీ మూడు రాష్ట్రాలు, వాషింగ్టన్ డి సి. గెల్చుకొని 18 ఎలెక్టొరల్ వోట్లు మాత్రమే సంపాదించి తృతీయ స్థానంలో ఉంటారు.

ప్రజల వోట్లకు సంబంధించి ఇటీవల జరిగిన ఒక పరిశీలన ప్రకారం నిక్సన్‌కు 38 శాతం, హంఫ్రీకి 31 శాతం, వాలెస్‌కు ఎది శాతం వోటు రాగలవని తేలింది. ఇంకా ఎటూ తేలని వోట్లు 20 శాతం ఉన్నాయి. ఎటూ తేలకుండా ఉన్న 20 శాతం వోట్లు రెండు ప్రధాన పక్షాలలో ఎవరు సాధించుకోగల్గుతారో వారిదే విజయమని పత్రికలవారు వ్రాస్తున్నారు.

అభ్యర్థుల వాగ్యుద్ధం

ప్రధాన పక్షాల అభ్యర్థులిద్దరు పరస్పరం వాగ్యుద్ధానికి తలపడ్డారు. వీరు సమస్యల కంటె వ్యక్తిగత విమర్శలకు హెచ్చు ప్రాముఖ్యం ఇస్తున్నారు. వీరి విమర్శలలో కొన్ని మచ్చుతునకలు: శ్రీ హంఫ్రీని గురించి శ్రీ నిక్సన్ అన్న మాటలు "అమెరికన్ చరిత్రలో కనీవినీ ఎరుగని దురదాచెనేటరు. ఖర్చును గురించిన అంచనాలేని మనిషి. అమెరికా కొలాగారానికి కూడా అడుగు అనేది ఉన్నదనే సంగతి ఆయన ఎరుగరు — నిక్సన్‌కి వోటు చేస్తే మీ ఈళ్ళు సుఖిక్షింగా ఉంటాయి. హంఫ్రీకి వోటుచేస్తే మీరు దివాళా అయిపోతారు. ఆర్థిక విషయాలు ఆయన కసలు తెలియవు. శాంతి భద్రతలు అంటే అసలే తెలియని మనిషి. ఆయన అల్లర్లు అవుచేయడానికి బదులు అల్లర్లు ప్రేరేపిస్తారు. పొదుపుచేయటానికి బదులు దుబారాచేస్తారు. సున్నితమైన అంతర్జాతీయ విషయాలలో గుంభనంగా వుండడానికి బదులు నోటికి వచ్చినట్టు మాట్లాడతారు. 16 నాలుగు సంవత్సరాలు పరిపాలించిన ఐదిపిల్లవాని వలె జీవితం గడిపినవా రాయన."

శ్రీ నిక్సన్‌ను గురించి శ్రీ హంఫ్రీ అన్న మాటలు: "ఆర్థిక బాధ్యతలు గురించి రిపబ్లికన్ అభ్యర్థి మాటలు వింటుంటే త్రాగినవారు ప్రసంగత గురించి చెప్పినట్లుగా వున్నది. శాంతి భద్రతలు రక్షిస్తానని నిక్సన్ అంటున్నారు. నిజమే- ఆయన దుర్భుక్కరంతోనే శాంతి భద్రతలు రక్షిస్తారా?— ఎన్నికల అనంతరం శ్రీ నిక్సన్ విషయంలో డెమొక్రాట్లు అంత ఔదార్యంగా వ్యవరించబోరు...అయినకు కానలసిన పెన్షను, వైద్య సహాయం ఏర్పాటు చేస్తాము. శ్రీ నిక్సన్ ఎన్నో బెలూన్లు వదిలారుగాని వాటిలో భావాలు అనేవి లేవు"

"శ్రీ నిక్సన్ విస్మరించబడిన ప్రజలను గురించి కూడా మాట్లాడుతున్నారు. వారిని అయనే మరచిపోయారన్న సంగతి శ్రీ నిక్సన్ గుర్తించడం మంచిది."

శ్రీ వాలెస్ ఈ వారంలో కార్మిక యూనియన్లను విజ్ఞప్తి చేస్తున్నారు ఒహైయోలో మాట్లాడుతూ, ఆయన లేబర్ యూనియన్ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని నిషేధించగలనని హామీ ఇచ్చారు. సమ్మెల పరిష్కారానికి ఫెడరల్ ప్రభుత్వపు పర్యవేక్షణను లేకుండా చేయగలనని అన్నారు. విస్కాన్సిన్‌లో యాపిల్ పండ్ల గుత్తిని ఆయనపై విసరినప్పుడు ఆయన స్థానిక కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి "ఈ కాలేజీలో ఎన్నుల దెబ్బతో విద్యార్థులు నేర్చుకొంటున్నదేమిటో అర్థం కావడం లేదు. ఇది మీరు తీవ్రంగా ఆలోచించవలసిన విషయం" అన్నారు. అల్లరిచేసినవారిని "కేవలం అరాచకవాదులు" అని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్, హంఫ్రీ-మస్కీ అభ్యర్థిత్వాలను గెలిపించవలసిందిగా రెండవసారి దేశవ్యాప్తంగా రేడియోలో విజ్ఞప్తి చేయుదునని ప్రకటించారు. ఆదివారం రాత్రికి 15 నిమిషాలపాటు ఈయన రేడియోలో ప్రసంగించారు. రెండువారాల క్రితం ఆయన మొదటి విజ్ఞప్తి చేశారు.

కేరళలో శాంతి భద్రతలకు భంగం

శ్రీ కరుణాకరన్ ఆరోపణలపై శ్రీ నంబూద్రిపాద్ ఖండన

త్రివేంద్రం, అక్టోబర్ 29 — మొన్న 23 వ తేదీ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన 'కేంద్ర వ్యతిరేక సమ్మె' మూలంగా రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగంకలిగించిట్టు కాంగ్రెస్ చేసిన ఆరోపణను కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తీవ్రంగా ఖండించారు.

రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ కరుణాకరన్ ప్రతిపాదించిన వాయిదా తీర్మానం, సావధాన తీర్మానాలకు అనుమతించే విషయంపై మాట్లాడుతూ శ్రీ నంబూద్రిపాద్ "స్వరక్షణ కోసం ప్రజలు సంసిద్ధం కావలసి వస్తుందని కాంగ్రెస్ చేసిన బెదిరింపు"ను గర్హించారు.

ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం స్పీకరు వాయిదా తీర్మానాన్ని త్రోసిపుచ్చారు.

అనంతరం సావధానతీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ కరుణాకరన్ శాంతిప్రియులయిన ప్రజలపై మార్క్సిస్టు పార్టీ యుద్ధం ప్రకటించినదని ఆరోపించారు. ఎర్నాకుళం సంఘటనలను ఇందుకు ఉదాహరణగా చూపారు.

23 వ తేదీ సమ్మె సందర్భంలో రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లినదని అందువల్ల సభలో చర్చకు అనుమతించాలని ఆయన కోరారు.

శ్రీ కరుణాకరన్ ఆరోపణలకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రిశ్రీ నంబూద్రిపాద్ శాంతియుతంగా జరుగుతున్న సమ్మె సందర్భంలో కొన్ని దురదృష్టకర సంఘటనలు జరగడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని పేర్కొన్నారు. ఎర్నాకుళం సంఘటనలపై తాను సమాచారం సేకరించి అసెంబ్లీలో ప్రకటన చేయగలనని ఆయన హామీ ఇచ్చారు.

"కాఫీ ధర తగ్గే సూచనలు లేవు"

శ్రీ సీతారాంరెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 29— కాఫీ ఉత్పత్తి విపరీతంగా పెరగడం లేక కాఫీ ధర పడిపోవడం వంటి అవకాశాలు ఏమీ లేవని, ఎగుమతి పెంపుదలపై కేంద్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు శ్రీ హెచ్. సీతారాంరెడ్డి వెల్లడించారు.

ఆంధ్ర రాష్ట్ర ఎగుమతి పెంపుదల మండలికి ఎంపికై ఒక లేఖలో ఆయన దేశంలో కాఫీసాగు క్రమంగా పెరుగుతున్న దృష్ట్యా కాఫీ కొరత ఏర్పడిందని, ఈ పరిస్థితులలో కాఫీ ఉత్పత్తి పెరగడంగాని ధరపడిపోవడంగాని జరుగదని తెలియజేశారు.

కాఫీమంట పెంపుదలను కాఫీ వర్తకం అభివృద్ధికి కృషిచేసే ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

అంతర్జాతీయ ఆర్య మహాసభలు

నవంబర్‌లో జరపడానికి హైదరాబాద్‌లో సన్నాహాలు

హైదరాబాద్, అక్టోబర్ 29— అంతర్జాతీయ ఆర్య మహాసభలు నవంబర్ ఎనిమిది నుంచి ఎనిమిదో వరకు ఇక్కడ జరుగుతాయి.

ఈ సభల నిమిత్తం ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్ వద్ద సర్వ సదుపాయాలతో ఒక ప్రత్యేకమైన నగరాన్ని నిర్మిస్తున్నారు.

సభకు అయిదువేలమంది ప్రతినిధులు రాగలరు. మహాత్మా ఆనంద్ స్వామీ మహారాజ్ సభలకు అధ్యక్షత వహిస్తారు.

సభలకు ఇండియాలో వి మారిటస్ దీవులు రాయదారి ప్రారంభోత్సవం చేస్తారు. పెక్కు దేశాలనుంచి ప్రతినిధులు హాజరు కాగలరని భావించబడుతున్నది.

మహాసభల సందర్భంగా బహిరంగ సమావేశాలు, మహిళా సమావేశాలు, వైదిక సమ్మేళనం, రాష్ట్ర సురక్షాసమస్య, విద్యావేత్తల సమావేశం జరుగుతాయి.

విద్యావేత్తల సమావేశంలో ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ ఎ ఎన్. భోస్లా, డాక్టర్ జి. ఎల్. పిత్తా పాల్గొంటారు.

ఖమ్మంలో 'సమితి' ఉత్సవం

ఖమ్మం, అక్టోబరు 29— ఖమ్మంలోని విద్యా సంస్థలన్నిటి సమితి ఉత్సవం సముచిత రీతిలో నిర్వహింపబడింది.

వివిధ దేశాల మధ్య శాంతి స్నేహాలు నిరిఖిల్లాలని ప్రార్థనలు జరిపారు.

ఈ సందర్భంలో నిర్వహింపబడిన సభలో సమితి ఉత్సవాన్ని జరుపుకొనడంలోని ఔచిత్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణ ప్రాధాన్యతను ఎలుపురు వివరించారు.

అధికారులు, అనధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సభలో ప్రసంగించారు.

తిరుమలాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కూడా ఈ మేరకు జరుపుకొన్నది.

అశ్వారావుపేట ట్రైబ్ అచ్యుతపురంలో ఇటీవల అస్పృశ్యతా నిర్మూలన దినం జరిగింది. పంచాయతి హరిజన సభ్యుడు శ్రీ భూషయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

భారతదేశంలో అమెరికన్ పెట్టుబడులు

శ్రీ చెస్టర్‌బౌల్స్ ఆశాభావం

బొంబాయి, అక్టోబర్ 29— వచ్చే కొద్ది సంవత్సరాలలో అమెరికన్ సంస్థలు భారతదేశంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి, ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ నిన్న ఇక్కడ ఆశాభావం వ్యక్తపరచారు.

ఇండో-అమెరికన్ వాణిజ్య మండలికి ప్రారంభోత్సవంచేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. ప్రముఖ భారతీయ పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య ప్రముఖులు, అమెరికన్ సంస్థల ప్రతినిధులు ఈ వాణిజ్య మండలిని ఏర్పాటు చేశారు.

ఈ మండలికి అధ్యక్షులుగా శ్రీ ఎస్. ఎల్. కిర్లాస్కర్ ఎన్నికయ్యారు. ఈ మండలిని రిజిష్టరు చేశారు.

ఇండియా - అమెరికా దేశాల మధ్య వాణిజ్యం ఎలా పెంపుదల చేయాలనే విషయం గురించి సమావేశంలో చర్చ ప్రారంభించారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించే విషయం కూడా వారు చర్చిస్తారు.

చంద్రమండల నౌక ప్రయోగానికి అమెరికా సన్నాహాలు

వాషింగ్టన్, అక్టోబర్ 29— చంద్రమండలం చుట్టూ తిరిగే రోదసీ నౌకను డిసెంబర్‌లో ప్రయోగించే విషయమై శ్రద్ధగా పరిశీలిస్తున్నట్టు నిన్న అమెరికా రోదసీ పరిశోధక సంస్థ వెల్లడించింది.

నవంబర్ రెండవవారంలో తుదినిర్ణయం తీసికొననున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది.

అట్టి ప్రయోగాన్ని నిర్వహించడానికి నిర్ణయించిన పక్షంలో అమెరికా రోదసీ యాత్రికులు ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లొవెల్, విలియం ఆండర్స్‌లు తమ క్రిస్మస్ పెలవులను చంద్రమండలాన్ని సమీపించి, దానిచుట్టూ పరిభ్రమించి తిరిగి భూమిమీదకు రావడంలోనే గడిపివేయగలరని ఈ సంస్థ తెలియచేసింది.

మనుష్యులతో అపోలో-8రోదసీ నౌకను ప్రయోగించడానికి బ్రహ్మాండమైనశాటర్న్-5 రాకెట్‌ను ఉపయోగించనున్నారు.

దేశ సౌభాగ్యానికి సమైక్య కృషి

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప జలంధర్ సభలో ఉద్బోధ

జలంధర్, అక్టోబర్ 29 —

బలవత్తరమైన, సౌభాగ్యవంతమైన దేశంగా తయారుచేయడానికి దేశంలోని ప్రజలంతా సమైక్యంగా కృషిచేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ ఉద్బోధించారు,

ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో ప్రజాస్వామిక పరిపాలన ఏ విధంగా పనిచేస్తున్నదో గత ఇరవై సంవత్సరాలుగా ఇతర దేశాలు గమనిస్తున్నాయని, అందువలన, అన్నివిధాల ప్రజాస్వామ్యం జయప్రదం అయ్యేటట్టు కృషిచేయాలని ఆయన చెప్పారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన ఎన్నడు ఏపీ చేయకూడదని కూడా ఆయన చెప్పారు.

ఏ దేశం మనకుశత్రువో లేక మిత్రువో చెప్పడానికి వీలులేనంతగా అంతర్జాతీయ పరిస్థితి మారిపోయిందని, అందువలన దేశంలోని అన్ని కులాల, మతాలమధ్య సమైక్యత అత్యంత అవసరమని ఆయన చెప్పారు.

సమైక్యంగా కృషి చేసినప్పుడే దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయగలమని. అన్ని రంగాలలోను స్వయంసమృద్ధి సాధించగలమని చెప్పారు.

రాష్ట్రాలలోను, కేంద్రంలోను స్థిరమైన ప్రభుత్వాలు లేకపోయినట్టయితే అభివృద్ధి అసాధ్యమన్నారు.

గత సాధారణ ఎన్నికల నాటికంటె కాంగ్రెస్ యిప్పుడు బలవత్తరంగా ఉందని జరగబోయే మధ్యంతరం ఎన్నికలన్నింటిలోను కాంగ్రెస్ విజయం సాధించగలదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

కాంగ్రెస్ వాదులలోని చీలికలు మూలంగానే, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ గత సాధారణ ఎన్నికలలో ఓడిపోయిందని, అటువంటి పరిస్థితి ఈ సారి జరగకుండా చూడాలని కాంగ్రెస్ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

రాజకీయాలకు మతానికి సంబంధం ఉండకూడదని, ప్రతి మతం ఒక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకుంటే, దేశం నాశనం అయిపోతుందని శ్రీ నిజలింగప్ప హెచ్చరించారు.

ఆర్థికంగాను, సాంఘికంగాను ప్రజలను ఏకీకరించడానికి మత సంస్థలు కృషిచేయాలన్నారు.

బెంగుళూరు బాల భవన్‌కు పిల్లల రైలు

బెంగుళూరు, అక్టోబర్ 29 — త్వరలో బెంగుళూరులో ఒక పిల్లల రైలు ప్రవేశపెట్టబోతున్నారు.

మైసూరు పిల్లల మ్యూజియం కమిటీ తయారుచేస్తున్న ఈ రైలుకు బాలభవనం నవంబరు 14 న ప్రారంభోత్సవం జరుగుతుంది.

కబ్బన్‌పార్కు వద్దవున్న బాలభవన్‌లో ఈ రైలు ఒక భాగంగా వుంటుంది. దాని కోసం ఒక కిలో మీటరు మార్గాన్ని వేశారు.

పెట్రోల్‌తో నడిచే ఇంజన్ రంగు రంగుల పెట్టెలు పెరంబూర్‌లో తయారు చేయబడ్డాయి. వాటిని రైల్వేమండలి బహుమతిగా ఇచ్చింది.

బాల భవన్‌లో ఈ రైలుకాక, పిల్లల మ్యూజియం. హోమీ కేంద్రం కూడా వుంటాయి.

హరియానా పాఠశాలలలో దక్షిణాది భాషా బోధన

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన

చండీఘర్, అక్టోబర్ 29— తమ రాష్ట్రంలో వచ్చే ఏప్రిల్ నెలనుంచి కొన్ని పాఠశాలలో ప్రయోగాత్మక పద్ధతిలో దక్షిణాది భాషలలో దానిని - తెలుగు లేక తమిళం-ప్రవేశ పెట్టాలని హరియానా ప్రభుత్వం తలపెట్టింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీమతి ఓమ్ ప్రభాజైన్ ఈ విషయాన్ని నిన్న ఇక్కడ తెలియజేశారు. ఇది జాతీయ సమైక్యతాభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రథమంలో జిల్లా కేంద్రాలలోని పాఠశాలలో ప్రవేశ పెడతామని ఆమె చెప్పారు

"కోర్టు ధిక్కారం" పదనిర్వచనం

పార్లమెంటు చేయాలని శ్రీ ఎ. ఎన్. ముల్లా సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29— "కోర్టు ధిక్కారం" అన్న పదానికి పార్లమెంటు సరిఅయిన నిర్వచనం చేయవలసి వుంటుందని పార్లమెంటు సభ్యులు, ప్రసిద్ధి న్యాయవాది శ్రీ ఎ. ఎన్. ముల్లా పేర్కొన్నారు.

శ్రీ నంబూదిరిపాద్, శ్రీ కరంజియాలపై కోర్టు ధిక్కారనేరం ఆరోపించబడిన విషయంపై ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ ముల్లా ప్రస్తుత కోర్టువిధానాలవల్ల, పౌరుడు తన అభిప్రాయాలను వ్యక్తంచేసే హక్కుకు ప్రమాదం వాటిల్లుతున్నదని చెప్పారు.

దీనివల్ల ప్రజల ప్రయోజనాల కుద్దేశించిన విమర్శ కూడా వెల్లడించడానికి వీలు కాకపోవచ్చునని ఇది ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమైన విషయమని ఆయన అన్నారు.

పై కేసులకు సంబంధించి తాముమాట్లాడడంలేదని, ప్రజాస్వామ్య సంప్రదాయాల పరిరక్షణకు అన్నిచూపే పౌరుడిగా న్యాయ పరిపాలన సక్రమంగా వుండాలని కోరుకొనే వ్యక్తిగా మాత్రమే తాను ఈ విషయాలు చెబుతున్నానని శ్రీ ముల్లా పేర్కొన్నారు.

కోర్టుధిక్కారానికిసంబంధించిన అంశం కోర్టు దృష్టికి వచ్చినపుడు మాత్రమే చర్య తీసుకోవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఈ సమస్యను పార్లమెంటు చర్చించాలని, తగిన పరిష్కారం కనుగొనాలని ఆయన సూచించారు. పార్లమెంటు శీతాకాల సమావేశంలో ఈ విషయం చర్చకు రాగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

కెనెడీ బ్రిటిష్ స్మారక చిహ్నం విధ్వంసం

రన్నీమెడె, అక్టోబర్ 29— కీర్తిశేషులైన ప్రెసిడెంట్ కెనెడీ బ్రిటిష్ స్మారక చిహ్నాన్ని మొన్న రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ప్రేలుడు ద్వారా పూర్తిగా విధ్వంసం కావించినట్టు మొన్న పోలీసులు తెలియజేశారు.

లండన్ దక్షిణంగా ప్రసిద్ధమైన మేగ్న కార్టాపై సంతకాలు జరిగిన చారిత్రాత్మక ప్రదేశంలో రన్నీమ్‌డె వద్ద థామ్సు తీరాన ఈ స్మారక చిహ్నం ప్రతిష్ఠితమై వున్నది. ఏదో ఒక రకమైన ప్రేలుడు ద్వారా మెమోరియల్‌కు విశేష నష్టం కలిగించినట్టు పోలీసులు తెలిపారు.

నిన్నరాత్రి ప్రొద్దుపోయిన పిమ్మట జున్నీమెడెలో ప్రేలుడు జరిగిన ధ్వని విని వినిపించినట్టు పోలీసులు చెప్పారు.

రాజస్థాన్‌లో తీవ్ర క్షామ పరిస్థితి

పెద్ద ఎత్తున సహాయానికై గవర్నరు విజ్ఞప్తి

జైపూర్, అక్టోబర్ 29—

రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలో తాండవమాడుతున్న క్షామ పరిస్థితులలో చిక్కుకున్నవారికి పెద్దఎత్తున సహాయం చేయవలసివుందని రాష్ట్ర గవర్నర్ శ్రీ హుకమ్‌సింగ్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఆ సమస్య చాలా పెద్దదని, ప్రభుత్వ మొక్కటే ఆ సమస్యను పరిష్కరించ లేదని, అందువలన క్షామ పీడితులకు సహాయం చేయడానికి ఉదారంగా వరాలు ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

జోధ్‌పూర్, బార్మర్, జైసాల్మర్, బికనీర్, చురు, సికార్ ప్రాంతాలలో గవర్నరు నాలుగు రోజులపాటు పర్యటించి మొన్న రాత్రి యిక్కడకు తిరిగి వచ్చారు. పశువులు చనిపోయిన పశువుల సంఖ్య ఖచ్చితంగా ఇన్ని అని చెప్పడం సాధ్యం కాదనికూడా ఆయన చెప్పారు.

బార్మర్‌వద్ద కొన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు గవర్నరును కలుసుకొని ఆ ప్రాంతంలో యాభైశాతం పశువులు చనిపోయినట్టు తెలియజేయగా, అధికారవర్గాలు 25 శాతం మాత్రం చనిపోయినట్టు తెలియజేశారు. యాభైశాతం పశువులు యితర ప్రాంతాలకు వలస పోయాయని, 25 శాతం పశువులు అక్కడేవున్నాయని కూడా అధికారులు తెలియజేశారు. కాని ఇవన్నీ ఊహాగానాలేనని గవర్నరు తెలియజేశారు.

పశువుల వలసను గురించి చెబుతూ, తమ రాష్ట్రంలోకి పశువులు రావడానికి అనుమతించడం ద్వారా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఎంతో సహాయం చేసిందని, మరి ఒక లక్ష పశువులను వలసిరావడానికి అనుమతించమని అన్ని రాష్ట్రాలను, ముఖ్యంగా మధ్యప్రదేశ్‌కు తాను విజ్ఞప్తి చేయబోతున్నానని గవర్నరు తెలియచేశారు.

పశు సంపద నాశనం కాకుండా కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాంతంలోని ఆర్థిక విధానం ప్రధానంగా పశువుల పెంపకంపై ఆధారపడిఉందని, అందువలన ఆ ఆర్థిక విధానం దెబ్బతింటే, తిరిగి పునర్నిర్మించడం కష్టమౌతుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం లక్షమంది సహాయక కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చునని ఆయన చెప్పారు.

ఇప్పటివరకు క్షామానికి తట్టుకొని నిలబడిన ఒంటెలు ఇప్పుడు తూలిపోతున్నట్టు గవర్నరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. కొన్ని చనిపోయినట్టు కూడా ఆయన చెప్పారు. ఆ ప్రాంతంలో చెట్లు, పొదలుకూడా ఎండిపోయినట్టు తనకు తెలిసిందని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నవంబరు మూడు, నాలుగు తేదీలలో బొంబాయి, ఆరు, ఏడు తేదీలలో మద్రాసు సందర్శిస్తారు. క్షామ పీడితులకు సహాయం చేయవలసిందిగా ఆయన ఆ సందర్భంలో స్వచ్ఛంద సంస్థలకు, ప్రముఖ వ్యక్తులను విజ్ఞప్తి చేస్తారు.

జల్పాయ్‌గురి జిల్లాలో విద్యాసంస్థలు

పునర్నిర్మాణ నిధికి కేంద్ర మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— ఇటీవల వచ్చిన వరదలమూలంగాను, కొండ చరియలు విరిగిపడడం మూలంగాను నష్టపడిన జల్పాయ్‌గురి జిల్లాలోని విద్యాసంస్థల భవనాల పునర్నిర్మాణానికి సహాయం చేయవలసిందని తాను విజ్ఞప్తి చేయతలపెట్టినట్టు కేంద్ర విద్యా శాఖామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ పశ్చిమబెంగాల్ విద్యాశాఖ కార్యదర్శికి వ్రాసిన లేఖలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో జరిగిన నష్టాల వివరాలను సంపించమని ఆయన ఆ లేఖలో కోరారు.

కోయినా భూకంపం సందర్భంలో కూడా డాక్టర్ త్రిగుణసేన్, విద్యాసంస్థల పునర్నిర్మాణానికి సహాయం చేయవలసిందని విజ్ఞప్తి చేశారు. భారతదేశం మొత్తం మీద విద్యార్థులు, ఉపాధ్యాయులు మొత్తం అరులక్షల రూపాయలకు పైగా ఆ విజ్ఞప్తి ననుసరించి సహాయం చేశారు.

న్యూయార్క్, అక్టోబరు 29—వియత్నాం పరిష్కారానికి విమాన దాడుల విరమణ ప్రతిపాదనమని మొన్న సమితికార్యదర్శి ఊ థాంట్ పునరుద్ఘాటించారు.

బాంబింగ్‌కు స్వస్తి జరగకపోతే శాంతి సంస్థానకు అవకాశాలు ఏర్పడబోవని ఊ థాంట్ విలేకరులకు చెప్పారు.



ఒరిస్సాలో తుపాన్ బీభత్సం వివరాలు

రైళ్ళ రాకపోకలు పునరుద్ధరణ కాని స్థితి

భువనేశ్వర్, అక్టోబర్ 29— ఒరిస్సాలోని కోస్తా ప్రాంతంలో రెండు రోజుల పాటు వీచిన తుపాను మూలంగా పూరి, గంజాం జిల్లాలలో విపరీతమైన నష్టం జరిగి వుంటుందని ఇక్కడ అధికారవర్గాలు భయపడుతున్నారు.

రాష్ట్ర రాజధానికి, తుపానుకు గురైన ప్రాంతాలకు మధ్య ఎటి కమ్యూనికేషన్లకు రెండోరోజు నిన్న కూడా అంతరాయం కలిగింది. తుపాను మూలంగా ఎంత నష్టం జరిగింది ఇంకా అంచనావేయవలసే వుంది.

తుపానుకు గురైన జిల్లాలలో వైర్‌లెస్ మార్గం కూడా దెబ్బతిన్నది.

సముద్ర తీరంలో ఉన్న పుణ్యక్షేత్రం పూరీ పట్టణం తుపానుకు బాగా దెబ్బతిన్నదని యిక్కడకు అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

అనేక ఇళ్ళ కప్పులు గాలికి ఎగిరిపోయాయి. పట్టణంలో ఇళ్ళు కూలిపోవడం మూలంగా అనేకమంది గాయపడ్డారు, పట్టణంలోని దక్షతీర్థ, పసాలీ ప్రాంతాలలోకి, రైల్వే కలనీలోకి మొన్న వర్షపునీరు ప్రవేశించింది.

పూరీ జిల్లాలోని మలగుణినదికి వరదలు వచ్చాయి. ఇందు మూలంగా ఖుర్దారోడ్ పూరీ స్టేషన్లమధ్య రైల్వే మార్గం వరద నీట మునిగింది.

పూరీ జిల్లా గోప్ ప్రాంతంలో మొన్న ఉదయం ఎనిమిది గంటలలో అంతమైన 24 గంటలలోను 22 దుక్కుల వర్షం పడింది. అనేక ఇళ్ళు కూలిపోయాయి, విస్తృతమైన ప్రాంతాలలో పరిపొలాలు మునిగిపోయాయి.

గోపాల్‌పూర్ ప్రాంతం బాగా దెబ్బతిన్నట్టు బెరంపూర్ నుంచి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఇక్కడకు దక్షిణంగా నలభై మైళ్ళ దూరంలో ఉన్న కాలుపారాఘాట్ వద్ద ఎరిసితి ప్రమాద కరంగా ఉందని రైల్వే వర్గాలద్వారా తెలిసింది. రైలు మార్గానికి పెద్దగా నష్టం జరిగింది. రైలుమార్గంపైగా మూరు నుంచి ఆరు అడుగుల నీరు పరవహిస్తున్నదని అధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది.

వాతావరణం బాగుండనందున రెండోరోజు నిన్న కూడా విశాఖపట్నంనుంచి కలకత్తా వెళ్ళే విమానం భువనేశ్వర్‌వద్ద దిగలేదు.

భువనేశ్వర్‌లో నిన్న ఉదయం ఎనిమిది గంటలలో అంతమైన 24 గంటలలోను 18 దుక్కుల వర్షం పడింది. మొన్న రాత్రి కురిసిన భారీ వర్షం మూలంగా కటక్‌లోని పల్లపు ప్రాంతాలలో నిల్వవు నీరు నిలవవుండి పోయింది.

రైలు మార్గానికి గండ్లు

ఖుర్దారోడ్-బెరహంపూర్‌లమధ్య అనేక చోట్ల రైలుమార్గం కొట్టుకుపోయింది, ఇందుమూలంగా రైలుప్రయాణాలకు నిన్న కూడా అంతరాయం కలిగింది. హౌరా, మద్రాసు మెయిల్‌ను ప్రక్కదారికి మళ్ళించారు, వచ్చే కొద్ది రోజులవరకు మామూలు రైలు ప్రయాణాలు సాధ్యంకాదని ఖుర్దారోడ్ వద్దవున్న రైల్వే అధికారులు తెలియజేశారు.

సహాయక కార్యక్రమాలు

గంజాం జిల్లాలోని భ్రహ్మపుర్ ప్రాంతంలోను, పూరీ జిల్లాలోని కాలుపారాఘాట్ ప్రాంతంలోను వరదముంపుకు గురైన గ్రామాలలోని ప్రజలకు సహాయం చేయడానికి సహాయక దళాలను పంపించినట్టు ఒరిస్సా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు గత రాత్రి తెలియజేశారు.

ప్రధాని సందేశం

తుపాను మూలంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలకు జరిగిన నష్టం పట్ల అందోళనను, విచారాన్ని తెలియజేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఒరిస్సా ముఖ్యమంత్రికి ఒక సందేశం పంపించారు.

పూర్తి వివరాలను పంపించవలసిందని, కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుందని ప్రధాని సందేశంలో వాగ్దానం చేశారు.

ఇల్లు కూలి మరొకరి మృతి

కటక్ జిల్లాలో

కటక్, అక్టోబర్ 29— భారీ వర్షాల మూలంగా ఒక ఇల్లు కూలి మరి ఒకవ్యక్తి చనిపోయినట్టు కటక్ జిల్లా బరదాగ్ ప్రాంతం నుంచి నేడు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

కటక్ జిల్లా మేజిస్ట్రేట్ నిన్న ఆ ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఈ విషయం తెలిసింది. ముందుసలి ఒకరు మట్టిగోడ ఒకటి కూలి మీద పడడం మూలంగా చనిపోయినట్టు తెలిసింది.

దీనితో మృతుల సంఖ్య రెండికి పెరిగింది.

అనధికార వార్తలను బట్టి కాలుపారాఘాట్ వద్ద ఇళ్ళు కూలిపోవడం మూలంగా ఇద్దరు చనిపోయినట్టు తెలుస్తున్నది.

ఏడు ప్రభుత్వ భవనాలతో సహా అనేక యితరుల ఇళ్ళు కూడా జగత్ సింగ్‌పూర్ వద్ద పాడైపోయినట్టు కటక్ జిల్లా మేజిస్ట్రేట్ తెలియజేశారు.

ప్రాగ్, అక్టోబరు 29— సోవియెట్ సైనికదళాలు మొన్నబాటిస్లావాను ఖాళీ చేసినట్టు ప్రాగ్ రేడియో ప్రకటించింది.

కృత నిశ్చయంతో సమితి తీవ్ర కృషి

అవసరమని రెండవ అంక్టాడ్ మహాసభపై జనరల్ అసెంబ్లీకి శ్రీ దినేష్‌సింగ్ నివేదిక

న్యూయార్క్, అక్టోబర్ 29—

అభివృద్ధి సాధనకు అంతర్జాతీయ సహకార రంగంలో రెండవ అంక్టాడ్ మహాసభ వైఫల్యాన్ని చక్కదిద్దడానికి సమితి జనరల్ అసెంబ్లీ "దూర దృష్టితో, కృత నిశ్చయంతో" వ్యవహరించాలని ఇండియా వాణిజ్య శాఖా మంత్రి శ్రీ దినేష్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

రెండవ అంక్టాడ్ మహాసభ నివేదికను శ్రీ దినేష్‌సింగ్ సమితి జనరల్ అసెంబ్లీకి సమర్పించారు. అంక్టాడ్‌కు శ్రీ దినేష్‌సింగ్ అధ్యక్షులు.

న్యూఢిల్లీ అంక్టాడ్ మహాసభలో సముచిత రీతిన అభివృద్ధి సాధించలేక పోవడానికి కారణం "రాజకీయంగా ఉచితరీతిని వ్యవహరించక పోవడమే"నని ఆయన ఆ నివేదికలో వివరించారు.

అంక్టాడ్ యంత్రాంగానికి తగిన అధికారాలు యివ్వాలని, అభివృద్ధి సాధనలో వున్న అవరోధాలను తొలగించాలని శ్రీ దినేష్ సింగ్ సూచించారు. అంక్టాడ్ సెక్రటరీ జనరల్ మరింత క్రియాశీలకంగా వ్యవహరించడానికి అనుమతించాలని ఆయన సూచించారు.

న్యూఢిల్లీ, అంక్టాడ్ మహాసభ ముగింపు సమావేశాలలో ఆయా దేశాల మంత్రులు పాల్గొనివున్న పక్షంలో తగిన అభివృద్ధి సాధించడం సాధ్యపడేదని ఆయనఅన్నారు.

వాణిజ్యం, అభివృద్ధిసంస్థ వ్యవహారాల పరిశీలనకు మంత్రుల స్థాయి సమావేశం జరపాలనే సూచనను శ్రీ దినేష్‌సింగ్ సమర్థించారు. అభివృద్ధిచెందిన దేశాలకు, అభివృద్ధి చెందుతున్న దేశాలమధ్య వ్యత్యాసం మరింతగా పెరుగుతున్నదని ఆయన అన్నారు.

గ్రామాల విద్యుదీకరణ : ఎం.పి.ల కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— కేంద్ర ప్రభుత్వం నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ నిద్దేశ్వర ప్రసాద్ నిన్న గ్రామీణ విద్యుదీకరణపై పార్లమెంటరీ కమిటీ తాత్కాలిక నివేదికను ప్రధానికి సమర్పించారు.

"ఎగుమతుల అభివృద్ధికి తీవ్ర కృషి అవసరం"

పారిశ్రామికులకు కేంద్ర మంత్రి ఉద్బోధ

ఇందోర్, అక్టోబర్ 29—

ఇండియాను పేదరికం బురదల నుంచి విముక్తి చేయడానికి పెద్దఎత్తున ఎగుమతులకు కృషి చేయాలని పారిశ్రామికులకు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ భాస్కరప్రకాశ్ సింగ్ మొన్నిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి అభివృద్ధి మండలి, అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘం, బొంబాయి, మధ్యప్రదేశ్ సంస్థలు ఏర్పాటు చేసిన ఎగుమతి మండలి మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ ఆర్థికంగా దేశం కోలుకొనడానికి ఎగుమతులను పెంచడం ఒక్కటే మార్గమని ఆయన అన్నారు.

గత 20 సంవత్సరాలలో ఆర్థికరంగంలో ఇండియా గణనీయమైన అభివృద్ధిని సాధించినప్పటికి, విదేశ మార్కెట్టులో వస్తువులు ఎగుమతికి తీవ్ర కృషి చేయాలని ఆయన సూచించారు.

ప్రజల స్థితిగతులను మెరుగుపరచడంలో లఘు పరిశ్రమలు ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వుంటుందని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— భారత యువజన కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ పురాణ్ సింగ్ అజాద్ (ఎం.ఎల్.సి.)ను అఖిల భారత కాంగ్రెసు కమిటీ సభ్యుడుగా నియమించారు.

క్రూడాయిల్ ఉత్పత్తి పెరిగే సూచనలు

నీఫా, బ్రహ్మపుత్ర లోయ ప్రాంతాలలో పెట్రోలియం నిక్షేపాలు బయల్పడినవట

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—

నీఫా ప్రాంతంలో అస్సాంలోని బ్రహ్మపుత్ర లోయలలో పెట్రోలిఫెరస్ నిక్షేపాలు బయటపడడంతో దేశంలో క్రూడాయిల్ ఉత్పత్తి పెరిగే అవకాశాలు కనబడుతున్నాయి.

నీఫా ప్రాంతంలో ఆయిల్ ఇండియా వారిచే త్రవ్వబడిన ఒక ప్రయోగాత్మక బావివలనబట్టి ఆ ప్రాంతంలో ఆయిల్‌కాని, గ్యాస్‌కాని విరివిగా లభ్యమయ్యే అవకాశాలు వున్నట్టు వెల్లడయినది.

ఆయిల్, నేచురల్ గ్యాస్ కమీషన్‌వారు బ్రహ్మపుత్ర లోయలోని అస్సాం లక్వా ఆయిల్ ఫీల్డ్సు సమీపంలో ఇటువంటి నిక్షేపాలనే కనుగొన్నారు.

నీఫా ప్రాంతంలోని నింగ్రో గ్రామం చుట్టుపట్ల త్వరలో అసంఖ్యాకమైన బావులు త్రవ్వబోతున్నారు.

ఈ విషయం విడేపాలు పూర్తి వివరాలు గంటలోపల తీసుకువిరాబడినప్పుడు ప్రస్తుతం వున్న రిఫైనరీ కంపెనీలకు అవసరమయిన క్రూడాయిల్ సరఫరా చేయగలుగుతాయి.

క్రూడాయిల్ ఉత్పత్తి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి 2.6 లక్షల టన్నులు మాత్రమే వుండేది. 1967 లో దాని ఉత్పత్తి 56.7 లక్షల టన్నులయ్యింది. దేశంలో 140.8 లక్షల టన్నులు అవసరం వున్నది.

క్రూడాయిల్ ఉత్పత్తిలో అస్సాం ప్రథమ స్థానం వహిస్తుంది.

ఆయిల్ ఇండియా సంస్థ క్రూడాయిల్ ఉత్పత్తిలో పెద్ద కృషి సాగిస్తున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దీనివల్ల దేశానికి 100 కోట్ల రూపాయలు పొదుపు జరిగింది.

ఆయిల్ ఇండియా కంపెనీవల్ల అస్సాం రాష్ట్రానికి సంవత్సరానికి మూడుకోట్ల రూపాయల రాయల్టీ వస్తుంది. ఇదికాక మరొక మూడుకోట్ల అమ్మకం పన్ను రూపంలో వస్తుంది.

లాక్వా ప్రాంతంలో ఆయిల్, నేచురల్ గ్యాస్ కమిషన్ సాగిస్తున్నకృషిమూలంగా సంవత్సరానికి 15 లక్షల టన్నుల క్రూడాయిల్ ఉత్పత్తి కాగలదు. ఇక్కడ ఇప్పటికే 15 రిగ్గులు పని చేస్తున్నాయి, మరొక మూడు రిగ్గులు సప్లయి చేస్తున్నారు.

బ్రహ్మపుత్ర లోయకు ఉత్తరంగా పరిశోధన కార్యక్రమాలు వచ్చే సంవత్సరంలో ప్రారంభించాలని కమిషన్ భావిస్తున్నది.

తుపాకితో మతాధికారి హత్యా ప్రయత్నం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— తుపాకితో మతాధికారి ఒకరు పోలీసులను, లోటి భక్తులను, కాపు లొంగిపోక ముందు దాదాపు 13 గంటలవాటు దూరంగా పిలిచి వుంచిన ఉదంతం మొన్న ఇక్కడ కింగ్స్‌వే కాంప్ సమీపంలో జరిగింది.

దాతాజీ దర్బార్ సంగీతకు చెందిన అరవై అయిదు సంవత్సరాల ముకంద్ సింగ్ ఆ సంగీతలో కార్యవర్గ సభ్యుడుగా ఉన్న 36 సంవత్సరాల శ్రీ అవతార్ సింగ్‌ను హత్య చేయడానికి ప్రయత్నించినట్టు ఆరోపించబడింది. మొన్న రాత్రి శ్రీ అవతార్ సింగ్ సమావేశానికి హాజరౌతూ వుండగా ముకంద్ అతనిపై కాల్చినట్టు చెప్పబడుతున్నది.

ముకంద్ ప్రవర్తన పట్ల అసంతృప్తి చెందిన సింగత్ నాయకులు, శ్రీ అవతార్‌సింగ్‌రోసహా, అతనిని తన పదవి నుంచి తొలగించాలని నిర్ణయించినట్టు పోలీసులు తెలియజేశారు.

శ్రీ అవతార్‌సింగ్‌పై కాల్పులు జరిపిన తదనంతర ముకంద్‌సింగ్ దర్బార్ సమావేశగదిలో ప్రవేశించి తలుపులు మూసుకొని, తలుపులు తీయడానికి ఎవరు ప్రయత్నించినా చంపివేస్తానని బెదిరించినట్టు తెలుస్తున్నవి.

పోలీసులు ఆ భవనాన్ని చుట్టుముట్టి నిన్నటి వరకు అలాగే వున్నారు. చివరకు ముకంద్‌సింగ్ లొంగిపోయాడు. అతనిని సామాన్యగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హాంకాంగ్, అక్టోబర్ 29— అమెరికా యుద్ధనౌక "న్యూజెర్సీ" మొన్న రిటర్నులపై బాంబులవర్షం కురిపిస్తూ వుండగా ఉత్తర వియత్నాం సరిహద్దు దాటి కాల్పులు జరిపినట్టు మొన్న హనోయ్ నుంచి వియత్నామీ వార్తా సంస్థ తెలియజేసింది.

ప్రభుత్వ విధానాలపై వ్యతిరేక పోరాటం

సాగించాలని రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ నిర్ణయం

విజయవాడ, అక్టోబర్ 29— రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగించాలని రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ నిర్ణయించింది.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో రెండురోజులపాటు జరిగిన రాష్ట్ర పార్టీ సమావేశం ఈ నిర్ణయం గైకొన్నది.

ఈ విషయంలో కార్యక్రమం తయారు చేయాలని, దానిపిట్టబడిన పార్టీలతో సంప్రతించాలని కార్యవర్గం అధ్యక్షి, కార్యదర్శులను ఆదేశించింది.

రాష్ట్ర ప్రభుత్వం గోదావరి బరాజ్ నిర్మాణం, ఉక్కు ఫ్యాక్టరీ సమస్య, నదీ జలాల వివాద పరిష్కారం వంటి సమస్యలను నిరక్ష్యం చేసినందుకు కార్యవర్గం ఒక తీర్మానంలో విమర్శించింది.

రాష్ట్ర పార్టీలో అయిదువేలమంది సభ్యులను చేర్చుకునే ప్రయత్నాలు చేయాలని, పార్టీ తరపున హైదరాబాద్ నుంచి తెలుగులో ఒక పత్రిక ప్రారంభించాలని కార్యవర్గం నిర్ణయించింది.

తూర్పుగోదావరి జిల్లాలో పార్టీని పునర్వ్యవస్థీకరించే అధికారం శ్రీయుత ఈరంకి నారాయణమూర్తి, ఎన్. వి, రామరాజులకు అప్పగించారు.

శ్రీయుతులు రామచంద్రరావు, ఈమని కోటేశ్వరరావు, కె. వి. వెంకటేశ్వరరావు, ఎల్. పి. సూర్యనారాయణరాజు, పి, కె. శర్మ, బీశెట్టి కృష్ణమూర్తి ప్రభృతి ప్రముఖులు సమావేశానికి హాజరయారు.

చెరకు ధర పెంపు కోరుతూ ఆందోళన

కొనసాగించాలని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సమావేశం విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 29 — ఫ్యాక్టరీ యజమానులు టన్ను చెరకు ధర 125 రూపాయలుగా నిర్ణయించాలన్న తమ కోర్కెను సాధించేందుకు ఆందోళన కొనసాగించాలని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల కార్యాచరణ సంఘం మొన్న పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లులో శ్రీ పద్మనాభరావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

రాష్ట్ర చక్కెర ఫ్యాక్టరీల కార్మికుల సమస్యల నాల్గవ వార్షిక సమావేశం కూడా పాలకొల్లులో శ్రీ ఎన్. వి. గిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 13 చక్కెర ఫ్యాక్టరీల కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ ఎన్. వి. గిరి తమ ప్రసంగంలో చెరకు ధర పెంచాలని ఉత్పత్తిదారులు చేస్తున్న ఆందోళనకు కార్మికులు కూడా సహాయపడాలని, ఇందుకోసం అందరు కలసికట్టుగా వ్యవహరించి ఫ్యాక్టరీ యజమానులపై, ప్రభుత్వంపై పోరాటం సాగించాలని పేర్కొన్నారు.

కార్మికుల వేతనాలు, గ్రేడులకు సంబంధించిన "అసంబద్ధమైన నిర్ణయాలపై" విచారణ జరిపేవిధంగా త్రైపాక్షిక సంఘం ఏర్పడాలని సమావేశంలో విజ్ఞప్తిచేశారు. రెండవ వేతనాల మండలి చక్కెర ఫ్యాక్టరీ కార్మికులకోసం చేసిన సిఫారసులను వీలయినంత త్వరగా ప్రచురించాలని, మొదట వేతనాలమండలి సిఫార్సుల సమీక్షకు పరిశీలించిన ఫ్యాక్టరీలపై ప్రభుత్వం చర్య గైకొనాలని సమావేశం కోరింది.

కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పేమెంట్స్ జరగాలని, 1967-68లో చక్కెర స్వేచ్ఛా వ్యాపారంవల్ల వచ్చిన లాభాలలో చెరకు ఉత్పత్తిదారులకు బోనస్ ఇవ్వాలని మరొక తీర్మానం ద్వారా కోరారు.

అంతకు ముందు ప్రధాన కార్యదర్శి శ్రీ భావనాచారి సమర్పించిన నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

వచ్చే సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ ఎన్. వి. గిరి అధ్యక్షులు, శ్రీ భావనాచారి ఉపాధ్యక్షులు, శ్రీ ఎన్. నరసింహారావు ప్రధానకార్యదర్శి, శ్రీ జె. జోగారావు కోశాధికారి. మరొక 15 మంది కార్యవర్గ సభ్యులు.

కోర్టు ధిక్కరణ నేరం

వాగ్వివాదాలకు దిగరాదని శ్రీ హిదయతుల్లా సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29— కోర్టు ధిక్కరణ విషయమై జడ్జీలు అంతగా పట్టించుకొనినవసరం లేదని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎమ్. హిదయతుల్లా నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడ సిటీకోర్టుల నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ హిదయతుల్లా "విదేశతను అమలు చేయడానికి కోర్టు ధిక్కారం ఆయుధం కాదు, కోర్టులో న్యాయ పరిపాలనా నిర్వహణలో గౌరవ ప్రవర్తుల పరిరక్షణకు అది ఆయుధం"అని అయన చెప్పారు.

జడ్జీలు విమర్శను సద్భావంతో స్వీకరించాలని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సభకు అధ్యక్షత వహించగా, న్యాయపాలన, శాసన, కార్య నిర్వహణ విభాగాలు మూడు సహకారంతో కలసి పనిచేస్తున్నాయన్న భావాన్ని ప్రజలలో కలిగించాలని సూచించారు.

అంతకుముందు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి స్వాగతం చెప్పారు.

జడ్జీలను విమర్శించరాదని అందువల్ల న్యాయపాలక వర్గానికి అపఖ్యాతి వస్తుందని శ్రీ హిదయతుల్లా పేర్కొన్నారు.

తమ గౌరవాన్ని పెంచుకొనడానికి కోర్టు ధిక్కారాన్ని ఉపయోగించుకొన్న జడ్జీలు సమర్థులయిన జడ్జీలు అవిపించుకొనవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.

మొదట శ్రీ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఒక పునర్వ్యవస్థీకరణ పథకానికి అమోదించినట్టు తెలియజేశారు. ఈ పథకం ప్రకారం జ్యూడీషియల్ రెండవ తరగతి ఉద్యోగాలు రద్దు చేస్తున్నట్టు, ఆస్థానంలో మున్సిఫ్ మాజిస్ట్రేటును నియమించనున్నట్టు అయన తెలియజేశారు. దీనివల్ల కోర్టులు ప్రజలకు మరింత సన్నిహితమయే అవకాశం వున్నదని అయన పేర్కొన్నాడు.

నిన్న ప్రారంభోత్సవం జరిగిన భవనాలలో 16 కోర్టు హాలులున్నాయి. వీటి నిర్మాణవ్యయం 17 లక్షలు.

వీటి సివిల్ కోర్టుల ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి వందన సమర్పణ కావించారు.

'మదర్ ఇండియా'పై రాష్ట్రంలో నిషేధం

విధించాలని మాజీ ఎం ఎల్. ఎ, అబూ యూసఫ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29— శ్రీ బాబూరావు పటేల్ సంపాదకత

ఉద్యోగుల సమ్మె నిషేధిస్తూ శాసనం

పార్లమెంటు శీతాకాల సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

సెప్టెంబర్ 13న జారీచేసిన ఆర్డినెన్సు గడువు ముగియనున్న వ్యవధ్యా ప్రభుత్వం చర్య

రైల్వేల చట్టం సవరణకు కూడా తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—

అత్యవసర సర్వీసులలో నియోగింపబడిన ప్రభుత్వోద్యోగుల సమ్మెలను ఒక నిర్దిష్టమైన కాలానికి నిషేధించడానికి వీలుగా ఒక బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశంలోనే ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

ఈ బిల్లును తేవడంలో ఉత్పన్నమయ్యే వివిధ చిక్కులను గురించి మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల సంఘం కూలంకషంగా పరిశీలించింది. చివరకు సెప్టెంబరు 13 వ తేదీన అమలుచేసిన ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతున్నది.

ప్రభుత్వం నిర్ణయాన్ని రాజ్యాంగబద్ధం చేయడమే గాకుండా, సెప్టెంబర్ 13వ తేదీన జారీచేసిన ఆర్డినెన్సు కాలం డిసెంబర్‌తో ముగియనున్న వ్యవధ్యా, కొందరు ఉద్యోగులపై పెట్టిన కేసులను విచారణ జరపడానికి వీలుగా కూడా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది.

సెప్టెంబర్ 19వ తేదీన జరిగిన పబ్లిక్ సర్వీసులు వ్యవహరించడానికి జారీచేసిన ఆర్డినెన్సును క్రమబద్ధం చేయడానికి, దానికి శాశ్వత ప్రతిపత్తి కలిగించడానికి రైల్వేల చట్టాన్ని కూడా సవరించాలని మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల కొర్కెలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి వీలుగా ప్రస్తుతం అమలులోవున్న సంయుక్త సంప్రతింపుల యంత్రాంగాన్ని పూర్తిగా మార్చు చేసి, పునర్వ్యవస్థీకరించాలని ప్రధాని శ్రీమతి గాంధి సూచించారు.

సంయుక్త సంప్రతింపుల యంత్రాంగం సక్రమంగా పనిచేసి, వివరాలను పరిష్కరించే విషయంలో సమర్థవంతంగా వ్యవహరించినట్లయితే, ప్రభుత్వోద్యోగులు సమ్మెకు దిగడమన్న ప్రశ్న వుండబోదన్న అభిప్రాయాన్ని ప్రధాని ఇందిర వ్యక్తం చేశారు.

అబ్దుల్లాతో చర్చలకు కేంద్రం నిరాకరణ

జయప్రకాశ్ కృషి విఫలమైనట్లు అభిజ్ఞవర్గాల వెల్లడి

న్యూఢిల్లి, అక్టోబర్ 28—కాశ్మీర్ సమస్యపై షేక్ అబ్దుల్లాతో తిరిగి చర్చలు జరపాలని జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం అంగీకరించే సూచనలు లేవని నేడు అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ గత కొద్ది రోజులుగా కేంద్రం నాయకులతో జరిపిన చర్చలపై ఆ వర్గాలవారు పై విధంగా అన్నారు.

శ్రీనగర్ సమస్య చర్చలు పట్ల రాజకీయ వర్గాలవారు మొత్తంమీద సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వచ్చే మేలో ఆ సదస్సు తిరిగి జరిగి, తమ అభిప్రాయాలకు ఒక రూపమిచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం షేక్ అబ్దుల్లాతో చర్చలకు అంగీకరించవచ్చునని అనుకుంటున్నారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ తన చర్చలలో షేక్ పట్ల కేంద్ర నాయకుల వైఖరిని సమర్థించడానికి యత్నించారు.

శ్రీనగర్ సమస్య పట్ల అపోహలను తొలగించడానికి కూడా శ్రీ జయప్రకాశ్ కృషిచేశారు.

ఇద్దరు నాగ విద్రోహుల వధ

మణిపూర్‌లో వి కామెంగ్‌లాంగ్ సబ్ డివిజన్‌లోని యుద్ధవిమాన శ్రేణివద్ద కాంగ్‌జింగ్ గ్రామం సమీపంలో విన్న కేంద్ర రిజర్వు పోలీసు గస్తీ దళానికి, నాగ విద్రోహులకు మధ్య జరిగిన పోరాటంలో ఇద్దరు నాగ విద్రోహులు మరణించారు. మరి ఇద్దరు పట్టుబడినారు.

ఈ విద్రోహులవద్ద మరణుపాకులు, రైఫిళ్ళు, రెండు చేతిబాంబులు పట్టుబడినవి.

వియత్నాం సమస్య

ప్రధానమైన దశకు చేరినదని ప్రధాని కోసిగిన్ ప్రకటన

మాస్కో, అక్టోబర్ 28— వియత్నాం సమస్య ప్రధానమైన దశకు చేరినదని సోవియెట్ ప్రధాని కోసిగిన్ చెప్పారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడుల విరమణను జపాన్ బలపరచగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్న జపాన్ రవాణా మంత్రి యాసుమిరొ నకాహోనాతో ఆయన పైవిధంగా చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రధాని కోసిగిన్‌తో జపాన్ మంత్రి 90 నిమిషాలపైగా చర్చలు జరిపారు. వీరు భయంకర రెండు దేశాలకు ఆసక్తికరమైన అంశాలను గురించి, వియత్నాంలో పరిస్థితి అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించారు.

20 లక్షల విలువచేసే జపాన్ వస్త్రాల పట్టివేత

బొంబాయి, అక్టోబర్ 28— రాష్ట్ర అవినీతి నిరోధక శాఖవారు నేటి ఉదయం బొంబాయి రేవులో ఒక లేపలు పట్టే పడవపై దాడిచేసి, సుమారు 20 లక్షల రూపాయల విలువచేసే జపాన్ వస్త్రాలు, ఇతర విలాస వస్తువులను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ పడవలో వున్న 11 మంది వ్యక్తులను నిర్బంధంలో వుంచారు. విదేశాల నుంచి వస్తువులు దొంగ రవాణా చేసే ముఠాలో ప్రముఖుడైన శ్రీ ఎకీర్ అహ్మద్ కూడా వీరిలో వున్నట్లు తెలుస్తున్నది.

రాంచీ సమీపంలో కాల్పులు

ముగ్గురి మృతి: 11 మందికి గాయాలు

రాంచి, అక్టోబర్ 28— ఇక్కడకు పందమైళ్ళ దూరంలో వున్న చయన్‌పూర్ పోలీస్ స్టేషన్ పై నిన్న రాత్రి కోపోద్రిక్తులైన గిరిజనుల గుంపు దాడి చేయగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి 11 మంది గాయపడ్డారని నేడిక్కడ అధికార రీత్యా అందిన సమాచారంబట్టి తెలుస్తున్నది.

కేరళకు 30 వేల టన్నుల ఈజిప్టు బియ్యం

కయిరో నుంచి నాలుగు నౌకలు పయనం

కయిరో, అక్టోబర్ 28— కేరళలోని ఆహారం కొరతను తీర్చే నిమిత్తం ఈజిప్టు నుంచి 30 వేల టన్నుల బియ్యం తీసుకొని నాలుగు నౌకలు శరవేగంతో కేరళకు వస్తున్నవి.

మరి పదివేల టన్నుల బియ్యం తెస్తున్న మరొక నౌక బొంబాయికి బయలుదేరింది.

ఈ సంవత్సరం సమైక్య అరబ్ రిపబ్లిక్ నుంచి కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకొన్న మొత్తం 60 వేల టన్నుల బియ్యంలో ఇంతవరకు 20 వేల టన్నులను ఇండియా లభ్యం చేసుకొన్నది.

కేరళ పరిస్థితి

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 28— కేంద్ర మంత్రివర్గం అంతరంగిక వ్యవహారాల సంఘం నేడు కేరళ పరిస్థితితో సహా అంతరంగిక సమస్యలను గురించి ఇష్టాగోష్ఠిగా చర్చించినది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఇటీవల చేసిన సమ్మెను గురించి ఎక్కువసేపు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఆ తర్వాత జరిగిన మంత్రివర్గ సమావేశంలో కేరళ పరిస్థితిని గురించి చర్చించలేదు.

కేరళ పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం వైఖరి తీవ్రతకే స్పష్టమైనదని. అందులో ఎట్టి మార్పు వుండబోదని ఆయన చెప్పారు కేరళ ప్రభుత్వం పెద్దఎత్తున కవ్వింపు చర్యలకు దిగితే తప్ప, కేరళలో లోక్యం చేసుకొనే వుద్దేశం కేంద్రానికి లేదు.

నాగ సమస్యపై చర్చలకు కేంద్ర ప్రభుత్వం సరత్తు

ముందుగా విద్రోహ కార్యకలాపాలకు స్వస్తిచెప్పడం జరగాలని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—

నాగభూమిలో కాల్పుల విరమణ ఒడంబడికను ఉల్లంఘిస్తూ సాగిస్తున్న విద్రోహ కార్యకలాపాలకు పూర్తిగా స్వస్తి చెప్పేంతవరకు అజ్ఞాత నాగ నాయకులతో తిరిగి చర్చలను ప్రారంభించడంవల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదని కేంద్ర ప్రభుత్వం ఏడుగురు సభ్యులుగల నాగ మహాసభ ప్రజాప్రతినిధి వర్గానికి స్పష్టంచేసింది

గత ఆగస్టు నెలలో కోహిమాలో బ్రిటిష్ దర్బార్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మహాసభ నియమించిన కమిటీ సభ్యులకు విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ స్పష్టం చేశారు. ఈ ప్రతినిధి వర్గం గత వారాంతంలో శ్రీ విఖోల్ నాయకత్వంలో శ్రీ టి. ఎన్. కౌల్‌ను కలుసుకొనడం జరిగింది

1967 అక్టోబరులో న్యూఢిల్లీలో అఖరి ఏర్పాటుం చర్చలు జరిగిననాటి నుంచి, అజ్ఞాత నాగాలు చైనా, పాకిస్తాన్‌ల నుంచి అయుధాలు, మందుగుండు సామగ్రిని తేవడం ద్వారా కాల్పుల విరమణ ఒడంబడికను అనేక పర్యాయాలు ఉల్లంఘించడం జరిగినదని శ్రీ కౌల్ ఈ ప్రతినిధివర్గానికి స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది. చర్చలకు అవసరమైన వాతావరణం, ఇట్టి చర్చల వల్ల మరింతమైనదని. విద్రోహ కార్యకలాపాలను స్వస్తి చెబితేనే తప్పు తిరిగి చర్చలు ప్రారంభించే సమస్య లేదని శ్రీ కౌల్ స్పష్టం చేశారు.

కాకినాడలో హౌస్ సర్జన్ల సమ్మె విరమణ

కాకినాడ, అక్టోబర్ 29— హౌస్ సర్జన్లు, ఎస్.జి.ఎల్ సాగిస్తున్న సమ్మె రెసిడెన్షియల్ ఆఫీసర్ శ్రీ పి.ఎస్. వరప్రసాద రావు హామీతో విరమించబడింది.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవి

శ్రీ డి. పి. మిశ్రా అభ్యర్థి అత్యధిక మెజారిటీతో ఎన్నిక

భోపాల్, అక్టోబర్ 28— మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి పూర్వపు మధ్య భారత్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి శ్రీ మిశ్రాలాల్ గంగ్వార్ ఎన్నికైనారు. ఈయన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా బలపరచిన అభ్యర్థి కాంగ్రెసు అధ్యక్షపదవికి మొత్తం ముగ్గురు పోటీ చేశారు.

శ్రీ మిశ్రాలాల్ గంగ్వార్‌కు 1331 ఓట్లు రాగా శ్రీ శ్యామ్‌దరణ్‌శుక్లా అభ్యర్థి శ్రీ నరసింగరావు దీక్షిత్‌కు 66 ఓట్లు మాత్రమే పడ్డినవి మూడవ అభ్యర్థి శ్రీ ఆర్. సి. జుర్లీయాకు ఒక్క ఓటు మాత్రమే పడ్డింది

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ భూసంస్కరణల బిల్లును శాసనం చేయడంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరచాలని రైతులకు విజ్ఞప్తి చేసినట్లు త్రివేణి వార్త.

రాష్ట్ర గవర్నర్లకు ఇతోధిక అధికారాలు

పరిపాలన సమర్థంగా నిర్వహణకు అవసరమని సంస్కరణల కమిటీ ఉపసంఘం సిఫారసు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—

రాష్ట్ర పాలనా వ్యవస్థలో గవర్నర్ మరింత సమర్థమైన పాత్ర నిర్వహించాలని పరిపాలనా సంస్కరణల సంఘం ఉప సంఘం సిఫారసు చేసింది.

స్పీకర్ గాని, శాసనసభలో ఇతరులుగాని అధికారాన్ని దుర్వినియోగం చేసిన పక్షంలో రాజ్యాంగరీత్యా ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి వీలుగా రాజ్యాంగంలోని 194వ ఆర్టికల్ క్రింద రాష్ట్ర గవర్నర్‌కు తగినన్ని అధికారాలు ఇవ్వాలని కూడా ఆ కమిటీ సూచించినది.

శాసనసభలో సూటికి 40 వంతులు పుంజుకుంటే సభా సమావేశాన్ని ఏర్పాటుచేయాలని లిఖితపూర్వకంగా కోరినప్పుడు, ముఖ్యమంత్రి పదవీనుకూడా తిరస్కరించి శాసనసభ సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి గవర్నర్‌కు తగు అధికారం వుండాలని ఆ కమిటీ సూచించింది.

రాష్ట్ర పరిపాలనను గురించి ఎప్పటికప్పుడు తాను తెలుసుకొనడానికి రాజ్యాంగం 167 వ ఆర్టికల్‌ను ఉపయోగించుకొనాలని పేర్కొన్నారు.

గవర్నర్ సమర్థంగాను, నిష్పాక్షికంగాను పనిచేయడానికి వీలుగా గవర్నర్‌గా నియమింపబడే వ్యక్తికి ప్రజా జీవితంలోను, పరిపాలనలోను మంచి అనుభవం వుండాలని. పరిపాలనను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని కూడా ఆ కమిటీ సూచించారు.

మంత్రిమండలి సమర్థంగా పనిచేయడానికి ప్రజా జీవితంలో పవిత్రతను కాపాడడానికి ఈ సంఘం పెక్కు సిఫారసు చేసింది.

చైనాలోని యునాన్ రాష్ట్రంలో అరాజకం

వియత్నాంకు రవాణా చేస్తున్న సరకుల స్వాధీనం

హాంకాంగ్, అక్టోబర్ 28— నైఋతి చైనాలో యునాన్ రాష్ట్రంలో అరాజక పరిస్థితి ఏర్పడినట్లు, ఉత్తర వియత్నాంకు రవాణా చేస్తున్న సరఫరాలను ప్రత్యర్థి వర్గాలకు చెందిన రెడ్‌గార్డులు స్వాధీనం చేసుకొంటున్నట్లు కొమినాటాంగ్ అనుకూల పత్రిక నేడు వెల్లడించింది.

ఉత్తర వియత్నాం, లావోస్ సరిహద్దులలో వున్న యునాన్ రాష్ట్రంలో రెడ్‌గార్డులలో రెండు ప్రత్యర్థివర్గాలు వున్నట్లు చైనా నుంచి తమకు వార్తలు చేరినట్లు ఆ పత్రిక తెలియజేసింది.

రెండు వర్గాలు చాలా బలమైనవని కూడా ఆ పత్రిక తెలియజేసింది.

ఆ రెండు వర్గాలలో ఒకదానికి వైస్ చైర్మన్ లిన్‌పియా నాయకుడు కాగా మరొక వర్గానికి మావో భార్య చియాంగ్ చింగ్ నాయకురాలు.

యునాన్‌మీదుగా వియత్నాంకు రవాణా అవుతున్న ఆయుధ సామగ్రిని, తదితర వస్తువులను రెడ్‌గార్డులు తరచు స్వాధీనం చేసుకొంటున్నారు.

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితిని పునరుద్ధరించడానికి రెండు వర్గాలకు చెందిన ఉన్నతోద్యోగులను పీకింగ్ రావలసిందిగా మావో ఆదేశించారు. కాని, దాన్ని వారు జాతరు చేయలేదని తెలుస్తున్నది.

వంద మంది కుకీ, మిజో విద్రోహుల లొంగుబాటు

ఇంఫాల్, అక్టోబర్ 28— వందమందికి పైగా కుకీ, మిజో విద్రోహులు ఆయుధాలతో మిజో జిల్లా సరిహద్దులోవున్న దురా చండ్‌పూర్ వద్ద మణిపూర్ పోలీసులకు లొంగిపోయారు.

వీరు "మిజోరమ్ సైన్యాల"కి చెందిన ఎస్. ఆర్. దళానికి చెందినవారని, వీరు చైనాలో శిక్షణ పొందడానికి ఎగువ బర్మాకు వెళ్ళడానికి విఫలయత్నం చేశారని తెలుస్తున్నది.

ఆ ప్రాంతంలో భద్రతాదళాలవారు అప్రమత్తతతో వుండడంవల్ల ఎటూ పోలేక పోలీసులకు లొంగిపోయారని తెలుస్తున్నది.

30 కోట్ల పెట్టుబడితో పెట్రో-కెమికల్ సంస్థ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—ప్రభుత్వ రంగంలో 30 కోట్ల పెట్టుబడితో పెట్రో-కెమికల్ కార్పొరేషన్‌ను నెలకొల్పడానికి కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది. 1967 మేలో పశ్చిమ జర్మనీకి చెందిన సంస్థతో ఒప్పందం చేసుకొన్న గుజరాత్ ఆటోమాటిక్స్ ప్రాజెక్టును ఈ సంస్థ నెలకొల్పుతుంది.

బరోడా సమీపంలో ఇండియాలో అతి పెద్దదైన నాఫ్తా-క్రాకర్ ఫ్యాక్టరీని కూడా ఈ సంస్థ నెలకొల్పుతుంది.

మధ్య బర్మాలో వరద బీభత్సం

50 గ్రామాలకు దెబ్బ

రంగూన్, అక్టోబర్ 29—మధ్య బర్మాలో గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాల ఫలితంగా దాదాపు 50 గ్రామాలు, ఎనిమిది వేల ఎకరాల పంట పూర్తిగా ధ్వంసమైనట్టు నేడిక్కడకు వార్తలు చేరినవి.

ప్రాగ్‌లో తిరిగి రష్యా వ్యతిరేక ప్రదర్శనలు

ప్రాగ్, అక్టోబర్ 28—చెకోస్లొవాకియా 50 వ వార్షికోత్సవం సందర్భంలో వేలాది యువకులు నేడు రష్యా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

"రష్యన్‌లు స్వదేశం వెళ్ళిపోవాలి" అంటూ వివాదాలు చేస్తూ ఈ యువకులు పోలీసు కావలాను చేదించుకొని ప్రభుత్వ, పార్టీ నాయకులు సమావేశమౌతున్న భవనం వైపుకు వెళ్ళారు.

గత ఆగస్టు తర్వాత ప్రాగ్‌లో ఇంత పెద్దఎత్తున సోవియెట్ వ్యతిరేక ప్రదర్శనలు జరపడం ఇదే ప్రథమం.

"కవ్వింపు చర్యలకు దిగకండి, మీ చర్యలవల్ల ప్రమాదకర పరిస్థితి ఏర్పడగలదు ఇళ్ళకు తిరిగి వెళ్ళండి" అంటూ పోలీసులు లౌడ్ స్పీకర్ల ద్వారా ప్రదర్శకులను హెచ్చరించారు.

డ్యూబ్‌చెక్ హామీ

గత జనవరిలో రూపొందించిన విధానాలనే అమలుజరపగలమని చెక్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి డ్యూబ్‌చెక్ నేడు హామీనిచ్చారు.

"అమెరికా విదేశీ సహాయంలో కోత విధింపు విచారకరం"

—శ్రీ చెస్టర్ బౌల్స్ ప్రకటన

బొంబాయి, అక్టోబర్ 28—

విదేశీ అభివృద్ధి సహాయంలో తీవ్రంగా కోత విధిస్తూ అమెరికా కాంగ్రెసు గైకొన్న నిర్ణయం "ఆందోళనకరమైనది, విచారించదగినది" అని ఇండియాలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నేడు వివరించారు.

నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, "ఇందుకు నేను చాలా తీవ్రంగా ఆందోళన చెందుతున్నాను" అని చెస్టర్ బౌల్స్ అన్నారు.

వియత్నాం సమస్యపైనను, దేశంలోని అనేక సమస్యలపైనను అమెరికన్ కాంగ్రెసు "నైరాశ్యం చెందిన" ఫలితంగానే విదేశీ సహాయంలో తీవ్రంగా కోత విధించడం జరిగినట్టు శ్రీ బౌల్స్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎగుమతులను అభివృద్ధి చేయడం ద్వారాను, విదేశీ ప్రయివేట్ పెట్టుబడులు దేశంలో బహుళాభివృద్ధి కావడానికి అనుమతించడం ద్వారాను ఇండియా విదేశీ మారక ద్రవ్యాన్ని లభ్యంచేసుకొనవచ్చునని శ్రీ చెస్టర్ బౌల్స్ సూచించారు.

అయితే లేదా ఏడు సంవత్సరాల పాటు ఇండియాకు విదేశ మారక ద్రవ్యం లభ్యమైన పక్షంలో, తరువాత ఇండియా తన కాళ్లపై నిలబడ గల స్థోమతను సాధించగలదని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్టు శ్రీ బౌల్స్ వివరించారు.

విదేశీ పెట్టుబడులకు ఇండియాలో అంతిగా అవసరంలేదన్న అభిప్రాయం విదేశాలలో ప్రబలినదని శ్రీ బౌల్స్ తెలిపారు. అయితే, ఇది సక్రమమైన వైఖరిగా తాను భావించడంలేదని ఆయన చెప్పారు.

అరంభదశలో ఉపఖండం కూడా యూరోప్ దేశాల పెట్టుబడులలో త్వరిత గతిని అభివృద్ధి చెందినవని. అవే విధంగా ఇటీవలి సంవత్సరాలలో జపాన్, దక్షిణ కొరియా, తైవాన్ వంటి దేశాల ఆర్థిక వ్యవస్థ కూడా విదేశీ పెట్టుబడుల సాయంతోనే అభివృద్ధిచెందడం జరిగినదని శ్రీబౌల్స్ తెలియజేశారు.

ప్రతిపక్షాల ఐక్యసంఘటన

కమ్యూనిస్టులను మినహాయించాలని పి. ఎస్. పి. కార్యదర్శి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 29—వచ్చే ఎన్నికలలో పోటీచేయడానికి ఏర్పాటుచేసే ఐక్య సంఘటనలో మితవాద కమ్యూనిస్టు పార్టీని కూడా చేర్చుకొనాలని సట్టుపట్టరాదని ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ నేడు సంయుక్త సోషలిస్టు పార్టీకి విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌కు రహస్య అయుధాల సప్లయిని చెక్ సంఘటనలను సమర్థించడం ద్వారా కమ్యూనిస్టుపార్టీ నిజమైన బయట పడిందని ఆయన అన్నారు.

దీపావళి లో పి.ఎస్.పి. లోక్ తాంత్రిక్ ఐక్యసంఘటనలో ఎస్.ఎస్.పి. కూడా చేరగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు

న్యూఢిల్లీకి కొత్త బ్రిటిష్ హైకమిషనర్ రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 29—ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్‌గా నియమితుడైన సర్ మారిస్ జేమ్స్ నవంబర్ ఒకటవ తేదీన న్యూఢిల్లీ రానున్నట్టు ఇక్కడి బ్రిటిష్ సమాచార సంస్థ వెల్లడించింది.

కస్టడీలోవున్న దొంగల పరారీ

బెంగుళూరులో సంఘటన

బెంగుళూరు, అక్టోబర్ 29—పోలీసు కస్టడీ నుంచి తప్పించుకుని పారిపోయిన ముగ్గురు దారి దొంగలను పట్టుకొనడానికి మైసూరు పోలీసులు రాష్ట్రమంతట గాలిస్తున్నారు.

శ్రీరంగపట్నం మాజిస్ట్రేటు కోర్టునుంచి పోలీసులు తీసుకువెడుతున్న సమయంలో దొంగలలో ఒకడు పోలీసును కొట్టాడని, రెండవ పోలీసు తన సహచరుని రక్షణకు ప్రయత్నిస్తున్న సందర్భంలో ఇరువురు దొంగలు పారిపోయారని, మూడవ దొంగ తరువాత గందరగోళంలో పారిపోయాడని పోలీసు కేంద్ర కార్యాలయం వారు ప్రకటించారు.

వారిజాడ తెలిపినవారికి రెండు వందల రూపాయలు ప్రతిఫలం ఇస్తామని పోలీసులు ప్రకటించారు.

రహదార్ల అభివృద్ధికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు

మంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు సూచన

బొంబాయి, అక్టోబరు 29—

రహదార్ల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక సంప్రదింపుల సంస్థను ఏర్పాటు చేయాలని కేంద్రరవాణా, షిప్పింగ్‌శాఖ మంత్రి ప్రొఫెసర్ వి. కె. ఆర్. వి. రావు నేడు సూచించారు.

ఇందుమూలంగా సర్వీసులు అభివృద్ధి చెందుతాయని. ఇతర వర్తమాన దేశాలను తోడ్పడడానికి వీలువడుతుందనికూడాఆయన చెప్పారు.

రోడ్స్, వంతెనల డిజైన్, నిర్మాణాలపై జాతీయగోష్ఠి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

అటువంటి సంఘం ప్రైవేటు రంగంలోగాని లేక ప్రభుత్వ రంగంలో కాని లేక రెండింటిని కలిపి కాని ఉండాలన్నారు. వాస్తవానికి ఈ రంగంలో ప్రభుత్వానికి అవసరమైన అనుభవం, పెద్ద సంఖ్యలో అర్హత కలిగిన వ్యక్తులు ఉన్నారని ఆయన వివరించారు.

అందువలన, అటువంటి సంస్థను ప్రభుత్వ శాఖగా కాక కార్పొరేషన్‌గా కాని లేక కంపెనీగా కాని లేక స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన సంస్థగా కాని ఏర్పాటు చేయడం బాగుంటుం దన్నారు.

నాన్నవ పంచవర్ష ప్రణాళికలో జాతీయ సంప్రతింపుల సంఘాన్ని ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను చేర్చాలని తాను అదుర్దాపడుతున్నానని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి సంస్థ ఉద్యోగులచే ధరణ

మండలి కార్యాలయ భవనం ముందు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29 — పని భారం తగ్గించాలని, ప్రతీకార చర్యలు విరమించాలని, సస్పెన్షన్ ఉత్తరువులు ఉపసంహరించుకొనాలని కోరుతూ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి ఉద్యోగులు 120 మంది మండలి భవనం ముందు "ధరణ" కార్యక్రమం నేటి ఉదయం ప్రారంభించారు.

ప్రతీకార చర్యల ద్వారా పరిష్కారం సాధించవచ్చునని మండలి భావించిన పక్షంలో చాలా పొరపాటు కాగలదని. ఉద్యోగులు ఆందోళన తీవ్ర తరం చేయవలసి వస్తుందని రాష్ట్ర ఎన్. జి. ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. శ్రీరాములు హెచ్చరించారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ మద్దూం మొహియుద్దీన్ "ధరణ" కార్యక్రమాన్ని లాంఛన ప్రాయంగా ప్రారంభిస్తూ ప్రతీకార చర్యలు ఉద్యోగుల పోరాటాన్ని అధికం చేస్తుంది. తప్ప పరిష్కారం కూడా జరగదని పేర్కొన్నారు.

అన్ని శాఖలవారు, అన్ని రకాల ఉద్యోగులు కలసి సమష్టిపోరాటం సాగించవలసిన తరుణం ఆసన్నమైనదని ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు.

కేంద్ర ఉద్యోగుల సమ్మెను నిషేధించడానికి ఉద్దేశించిన బిల్లును వ్యతిరేకించి అత్యవసరం కాని సర్వీసులు వున్నాయా అని ఆయన ప్రశ్నించారు.

జనాభా పెరుగుదల నిరోధానికి పథకం

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— రాజధానిలో జనాభా పెరుగుదలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం, పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు జరపవలసిన అయిదు అంశాల పథకాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబనియంత్రణ శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ నేడిక్కడ సూచించారు.

రాజధాని ప్రాంతం ప్రణాళిక, అభివృద్ధిని గురించి ప్రచురించ బడ్డ గొప్పలో మాట్లాడుతూ ఆయన ఈ పథకాన్ని సూచించారు.

1961-67 సంవత్సరాల మధ్య రాజధాని జనాభా లెమ్మిది లక్షలు పెరిగిందని, ఇది కాస్తూరు మొత్తం జనాభా సమానమని ఆయన చెప్పారు. సంవత్సరానికి లక్షయాభై వేలమంది చొప్పున రాజధానిలో జనాభా పెరుగుతున్నదని చెప్పారు.

జనాభా పెరుగుదల మూలంగా మంచి నీటి కొరతతోపాటు పాలు, కూరగాయలు వంటి రోజువారీ అవసర వస్తువులు కూడా రెండు వందలనుంచి నాలుగు వందల కిలోమీటర్ల దూరంనుంచి తీసుకురావలసి వస్తున్నదని ఆయన చెప్పారు.

జనాభా పెరుగుదలను అరికట్టకపోతే, రోజువారీ అవసర వస్తువుల కొరతను ఎదుర్కొనవలసి రావడమే కాక మరింత వ్యయం అయ్యే పద్ధతులలో దూర ప్రాంతాల నుంచి తీసుకురావడమో చేయవలసి వస్తుందని, అందుమూలంగా జీవన వ్యయం పెరుగుతుందని ఆయన చెప్పారు.

రాబోయే పది సంవత్సరాలలో ఢిల్లీ జనాభా యాభై లక్షలు అవుతుందని, అందువలన యిప్పటి నుంచి జనాభా తగ్గుదలను గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

ఢిల్లీలో స్టేట్ బ్యాంకి ఉద్యోగుల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29— వేతనాలు పని గంటల సవరింపు వంటి తమ కోర్కెలను తీర్చడంలో యాజమాన్యం ఆలస్యం చేస్తున్నదన్న ఆరోపణపై ఇక్కడి స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా బ్రాంచీలలోని ఉద్యోగులు బ్యాంకి బోర్డు సిబ్బంది సమక్షంలో ప్రదర్శనలు జరిపారు.

స్టేట్ బ్యాంకి సూపర్‌వైజింగ్ సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం. లాల్ పంజాబ్, హరియానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, రాజస్థాన్, రాష్ట్రాలలోని స్టేట్ బ్యాంకి బ్రాంచీల వద్ద ఇటువంటి ప్రదర్శనలు జరుగుతున్నాయని యు.ఎన్.ఐ.కి చెప్పారు.

తమ కోర్కెలను యాజమాన్యం మీద ఇంత చూపిన పక్షంలో "సమిందనం మేరకు ఎలా" "అయిన్నర గంటల ఎలా" వంటి చర్యలను తాము గైకొనగలమని శ్రీ లాల్ హెచ్చరించారు.

ఎన్నడూలేని దేశంలోని స్టేట్ బ్యాంక్ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి తిరుగుతున్నారు.

గాంధేయ సిద్ధాంతాల ప్రచారానికి సదస్సు

డిసెంబర్ ఏడు, ఎనిమిది తేదీలలో నిర్వహణకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 29—

గాంధేయ సిద్ధాంతాల ఆచరణలో కాంగ్రెసు కార్యకర్తలు నిమగ్నం కావాలని ఉద్ఘాటిస్తూ, రెండురోజులపాటు

వెయ్యిమందికి లక్ష్యంగా ట్యూబెక్టమీ కేంద్రం

కాటూరు పౌరుల సౌజన్యంతో నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తరిగొప్పుల, అక్టోబరు 29—

వెయ్యి మందికి ఆపరేషన్లు చేయవలెననే లక్ష్యంతో కృష్ణాజిల్లా కాటూరులో ట్యూబెక్టమీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ వి. అడ్డునరావు పర్యవేక్షణలో దీనిని నిర్వహిస్తున్నారు.

ఇంతవరకు 20 బస్తాం దియ్యం విరాళరూపంలో వసూలయాయి. జిల్లా కలెక్టరు శ్రీ దామరి శ్రీనివాసశాస్త్రి కేంద్రాన్ని సందర్శించి, మరి నాలుగు వందలమంది స్త్రీలను ఆపరేషన్ల కొరకు నంపే ఏర్పాటు చేస్తామని చెప్పారని డి ఎం.ఓ శ్రీ అడ్డునరావు తెలియజేశారు

ఉయ్యూరు వి. డి. ఓ. శ్రీ అట్లూరి జయరామారావు, ఎ. ఎ. ఆర్. ఓ. శ్రీ నాగేశ్వరరావు, వి. ఎల్. డిల్లులు, ఉపాధ్యాయులు, ఆర్. ఎం. పి. లు, ముఖ్యసేవిక, గ్రామసేవికలు కుటుంబనియంత్రణ ప్రచారంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు.

ఇప్పటికి మొత్తం 207 ఆపరేషన్లు జరిగాయని శిబిరం ఇన్‌చార్జి డాక్టరు శ్రీ వి. వి. లలితారావు తెలిపారు.

రీజినల్ డైరెక్టరు శ్రీ హెచ్. కృష్ణారావు శిబిరం సందర్శించి ఏర్పాట్లు బాగున్నాయని తమ హర్షం వెలిబుచ్చారు.

జిల్లా కుటుంబనియంత్రణ ఆపరేషన్ డాక్టరు వాగిభూషణరావు వైద్య సదుపాయాలలో ప్రత్యేక కృషి చేస్తున్నారు. శ్రీయుతులు వి. వి. లలితారావు, లక్ష్మీనారాయణ, పి. వి. వెంకటేశ్వర్లు, శ్రీమతులు ప్రభల్లా, పి. రాణి హెచ్‌వతని ఎస్. సుభద్రాదేవి (గుంటూరు), డాక్టరు పి. జె. రామమూర్తి (గుంటూరు) ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు.

మొత్తం రెండువందల బెడ్‌లు వున్నాయి మూడు జాటియాకుల పాకలలో, దక్కని భోజన ఏర్పాట్లతో, ఎప్పటికప్పుడు తగిన వైద్యసదుపాయాలతో ఈ కేంద్రం పేదలకు తృప్తిని కలిగిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆపరేషన్ పొందిన స్త్రీలకు మొదటిరోజున వేడినీటి స్నానానికి ఏర్పాట్లు మాత్రమే కాక వీరి పిల్లలకు కూడా వేడినీళ్ళను వరపరా చేస్తున్నారు.

పేషెంట్ల పిలలకు రోజుకు అయిదుసార్లు పాలు ఇస్తున్నామని భోజనం ఏర్పాట్లను నిర్వహిస్తున్న కాటూరుగ్రామం ముఖ్యుడు శ్రీ పెద్లంకి హనుమంతరావు చెప్పారు.

ప్రభుత్వంవారు ఇచ్చే సహాయంకాక, అదనపు ఖర్చును స్థానిక ప్రముఖులు శ్రీ సూరెడ్డి వెంకట్రామయ్య భరిస్తున్నారు.

జట్లు, జట్లుగా శిబిరం వద్దనుండి గ్రామీణులు ఏర్పాట్లలో శ్రద్ధ తీసికొంటున్నారు.

ఇంకా జనం రద్దీ పెరిగినా తగిన ఏర్పాటు చేస్తామని ఉయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు హామీ ఇచ్చారు.

కృష్ణాజిల్లా గన్నవరం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ కె. జి. అప్పారావు, పెదఅవుటుపల్లి మెడికల్ ఆఫీసరు డాక్టరు ఎ. అమరేంద్రరావు, కంకిపాడు బి డి ఓ. శ్రీ కోకా చలపతిరావు, తొట్లవల్లూరు మెడికల్ ఆఫీసరు శ్రీ ఎస్. వి. సుబ్బయ్య శిబిరాన్ని సందర్శించి, సమితులనుంచి ఆపరేషన్లను చేయించుకోవడానికి స్త్రీలను పంపగలమని వాగ్దానం చేశారు.

వీరు సమితి గ్రామాలలో పర్యటించి, కాటూరు శిబిరానికి వెళ్ళి ఆపరేషన్లు చేయించుకోవలసినదిగా ప్రచారం చేస్తున్నారు.

రాష్ట్ర విద్యా సదస్సు వాయిదా

పామర్రు, అక్టోబరు 29 — రాష్ట్ర స్థాయిలో వచ్చేనెల రెండు, మూడవ తేదీలలో కృష్ణాజిల్లా కాకానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రిచే ప్రారంభోత్సవం జరగవలసిన రాష్ట్ర విద్యా సదస్సు అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్టు జిల్లా టీచర్స్ గిల్డు కార్యదర్శి శ్రీ వల్లభనేని ప్రభాకరరావు తెలియజేశారు.

నిజామాబాద్ జిల్లా గ్రామాలలో గూండాల దౌర్జన్యాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 29— నిజామాబాద్ జిల్లాలోని గ్రామాలలో ముగ్గురు గూండాల బృందం దీక్షతపడిన తరువాత ప్రవేశించి, గ్రామస్తులను బెదరించి వారి ఆస్తులనుదోచుకుంటున్నట్టు మొన్న ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వార్తలబట్టి తెలుస్తున్నది.

గూండాలు కత్తులను, ఇతర ఆయుధాలను ధరించి దాడులు జరుపుతున్నట్టు ఆ వార్తలు తెలుపుతున్నవి.

ఈ నెల 25 వ తేదీన దామకుగు గ్రామానికి చెందిన డి. మధుసూదన్, కె. వెంకటి అనే వారిద్దరు ఎనిమిదిళ్ళ దారిలను వెంటపడుకొని, నిజామాబాద్ ఎట్టడానికి వెడుతుండగా గూండాలు ఆకస్మికంగా దాడిచేసి, వారి వద్దనుంచి రిస్టువాచీలు బలవంతంగా లాగుకొన్నారు. మధుసూదన్ తుపాకి కత్తితో వారు గాయం చేశారు.

అదే సాయంత్రం కాసారం గ్రామంపై కూడా గూండాలు ఇదే విధంగా దాడి జరిపారు.

ఈ గూండాల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

యలమర్రులో యువకుని హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, అక్టోబరు 29 — ఇక్కడికు సుమారు అయిదు మైళ్ళ దూరానగల యలమర్రులో ఇటీవల గ్రామం ఎడమటివైపుకు రెండు ఫర్లాంగుల దూరంలో అదే గ్రామానికి చెందిన శ్రీ రమణుడి సాంబయ్య అనే 30 సంవత్సరాల యువకుని శవాన్ని కనుగొన్నారు.

అతనిని ఎవరో హత్య చేసినట్టు భావిస్తున్నారు.

పామర్రు సివిల్ అసిస్టెంటు సర్జను శ్రీ సూరపనేని వెంకట కృష్ణారావు శవపరీక్ష జరిపారు.

పామర్రు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ సెప్టెంబర్ పరీక్ష ఫలితాలు

వాల్తేరు, అక్టోబర్ 29— సెప్టెంబర్‌లో జరిగిన ఎమ్ ఎస్‌సి. (టెక్) బి. ఎస్‌సి. (స్పెషల్) డిగ్రీ పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షల కంట్రోలర్ తెలియజేస్తున్నారు:

ఎం. ఎస్‌సి. (టెక్)

మొదటి సంవత్సరం:—

జియో ఫిజిక్స్

మాథమాటిక్స్ : 4 మార్కుమే

ఎలెక్ట్రానిక్స్ : లేదు

మెటీరియాలజీ, ఓషనోగ్రఫీ

మాథమాటిక్స్ : లేదు

బి. ఎస్‌సి. (స్పెషల్)

మొదటి సంవత్సరం సెక్షన్ II

మాథమాటిక్స్ (సబ్‌సిడియరీ) : లేదు

రెండవ సంవత్సరం సెక్షన్ II

మాథమాటిక్స్ (సబ్ సిడియరీ) లేదు.

ఫిజిక్స్ (సబ్‌సిడియరీ) 24 మార్కుమే

ఖమ్మం జిల్లాలో అజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవాలు

ఖమ్మం, అక్టోబరు 29 — ఖమ్మం జిల్లాలో పెక్కు గ్రామాలలో అజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాల నన్నిటిని జనసంబంధ శాఖ నిర్వహించింది.

తిరుమలాయపాలెం

జన సంబంధ శాఖ ఆధ్వర్యంలో 21వ తేదీన అజాద్ ప్రభుత్వ రజతోత్సవాలు జనసంబంధ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. వ్యాసరచన, వక్తృత్వం సంగీతపు పోటీలు జరిగాయి.

బహిరంగ సభ జరిగింది. సభకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. శ్యామమోహనరావు అధ్యక్షత వహించారు.

పలువురు వక్తలు నేతాజి దేశానికిచేసిన సేవల గురించి ప్రసంగించారు.

సమితి జనసంబంధ శాఖాధికారి శ్రీ డి. రాధాకృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

భద్రాచలం

సమితి కార్యాలయంలో అజాద్ ప్రభుత్వ రజతోత్సవం జరిగింది.

అడవుల సహాయ కన్సర్వేటర్ శ్రీరామారావు అధ్యక్షత వహించారు.

నేతాజి సుభాస్‌బోస్ జీవితాన్ని వి.డి.వి శ్రీ డి. కృష్ణమూర్తి తెలియజేశారు.

కోయ సెకండ్ సెంపం అధ్యక్షులు శ్రీ టి. జి. ఎస్. సుందరరావు అజాద్ హింద్ సైన్యంతో బర్మా, అస్సాం ప్రాంతాలలో తనకు గల అనుభవాలను పేర్కొంటూ భారతదేశ స్వాతంత్ర్యానికి నేతాజి నిజంగా పునాదులు వేశారని అన్నారు.

ముజ్జుగూడెం

నేతాజి యువజన సంఘం ఆధ్వర్యంలో రజతోత్సవాలు జరిగాయి.

నేతాజి యువజన సంఘం అధ్యక్షులు శ్రీ వి. జగ్గయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సభకు సర్పంచ్ శ్రీ కె. రామకోటయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ వి. వెంకయ్య వందన సమర్పణ చేశారు.

ఎల్లెందు

ఎల్లెందు సమితి కార్యాలయంలో అజాద్ ప్రభుత్వ రజతోత్సవాలు జరిగాయి.

సాయంత్రం జరిగిన బహిరంగ సభకు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ లజపతిరాజు వందన సమర్పణ చేశారు.

మరికొన్నిచోట్ల అజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవాలు

గుంటూరు, అక్టోబరు 29— అజాద్ హింద్ ప్రభుత్వ స్థాపన రజతోత్సవాలు గుంటూరు జిల్లా జనసంబంధ శాఖ ఆధ్వర్యాన జిల్లా స్థాయిలో ఇటీవల ఇక్కడి జరిగాయి. ఉదయం ప్రభాత ఫేరితో గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షులు శాసన సభ్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య నేతాజీ విగ్రహానికి దండ వేశారు. సాయంత్రం బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ వావిలాల కృష్ణయ్య నేతాజీ ప్రభుత్వ స్థాపనలో ఆనాటి దేశనాయకులను ఉత్తేజపరిచినవని, నేతాజీ దేశసేవను రంగరించుకొన్న గొప్ప జాతీయ నాయకుడని కొనియాడారు. సభలో శ్రీ బి. ఎస్. సోమయాజులు, శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు కూడా ఉపన్యసించారు.

అంతకుముందు సంగీతంలో పోటీలను నిర్వహించారు. గెలుపొందినవారికి శ్రీమతి శ్యామలావెంకటరత్నం బహుమతులను పంచారు.

జిల్లా జనసంబంధ శాఖాధికారి శ్రీ మహమ్మదాలీ సభికులకు కొలత స్వాగతం పలికారు.

కొయ్యలగూడెం

కొయ్యలగూడెం, అక్టోబరు 29— ఇక్కడి సమితి ఆఫీసువద్ద అజాద్‌హింద్ ప్రభుత్వ రజతోత్సవం జరిగినది. సమితి ప్రెసిడెంటు శ్రీ పోతిరెడ్డి గంగయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. బి. డి. ఓ. శ్రీ వై. ఎల్. నరసింహం జనసంబంధ శాఖాధికారి శ్రీ పి. జె. రత్నం ఉపన్యసించారు.

గోపాలపురం

కొయ్యలగూడెం, అక్టోబరు 29— గోపాలపురం సమితిలో అజాద్ హింద్ రజతోత్సవం జరిగినది, సమితి ప్రెసిడెంటు శ్రీ అల్లూరి పర్వారాయుడు జెండా ఎగురవేశారు. బి. డి. ఓ. శ్రీ వాసుదేవరావు, జనసంబంధాధికారి శ్రీ జె. శాకాలు ఉపన్యసించారు.

ఇట్టాయగూడెం సమితిలోకూడా అజాద్ హింద్ రజతోత్సవం వైభవంగా జరిగినది.

సంద్యాల

సంద్యాల, అక్టోబరు 29— స్థానిక పీపుల్స్ అసోసియేషన్ ఆవరణంలో శ్రీ సుభాస్‌బోస్ స్థాపించిన అజాద్ హింద్ ప్రభుత్వ రజతోత్సవ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షతన జనసంబంధ శాఖ ఆధ్వర్యాన జరిగినది.

సభలో పి. ఆర్. టి. శ్రీ ఎస్. సత్యనారాయణ, శ్రీ కె. వి. నారాయణ ప్రసంగించారు. మునిసిపల్ కౌన్సిల్ వైస్-చైర్మన్ శ్రీ ఎం. చిదంబరప్ప వందన సమర్పణం చేశారు. తొలుత శ్రీ కోడి నరసింహులు సదస్యులను అహ్వానించారు. శ్రీ ఇ. వి. నరసింహులు బృందంవారు సుభాస్‌బోస్ బుర్రకథను చెప్పారు.

పొదిలి

పొదిలి, అక్టోబరు 29— నేతాజీ సుభాస్ చంద్రబోసు స్థాపించిన అజాద్ హింద్ ఫౌజ్ రజతోత్సవం సభ నెల్లూరు జిల్లా పొదిలి బస్సు స్టాండ్‌వద్దనున్న పంచాయితీ సమితి నాట్య ఎరిమెంటరీ పాఠశాల ఆవరణంలో జరిపారు.

బహిరంగ సభకు శ్రీ మువ్వల శ్రీహరి అధ్యక్షత వహించారు. శ్రీ బి. వెంకటరెడ్డి ఉపన్యసించారు.

కొడిగెనహళ్ళి

హిందూపురం, అక్టోబరు 29— హిందూపురం తాలూకా కొడిగెనహళ్ళిలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ స్థాపించిన అజాద్ హింద్ ఫౌజ్ రజతోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభకు పంచాయతీ సర్పంచ్ శ్రీ పి. మూళ్ళన్న అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషదున్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. వెంకటావధానం సమితి జనసంబంధ శాఖాధికారి శ్రీ మహమ్మద్ పిపీ పుల్లా, గ్రామ స్థాయి కార్యకర్త శ్రీ కె. వెంకట నారాయణరావు సభలో ఉపన్యసించారు.

శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 29 —"రాష్ట్ర స్వతంత్రపార్టీ ఇటీవల దావణగెరెలో సమావేశమై రాష్ట్రంలోని పార్టీ శాఖలన్నీ ఆచార్య రంగా 69 వ జన్మదినోత్సవాలను నవంబరు ఏడు నుంచి 14 వరకు వైభవోపేతంగా జరపాలని నిర్ణయించింది.

"ఆచార్య రంగా ఇండియా ప్రజలకు ముఖ్యంగా రైతులకు చేసిన సేవలు అపూర్వమైనవి. ఆయన తనజీవితమంతా రైతులకోసం పోరాటాలు జరపడానికి వినియోగించారు.

స్వతంత్రపార్టీ స్థాపించి దానికి అధ్యక్షులుగా వుంటూ అయిన ప్రజాస్వామ్య పరిరక్షణకు తీవ్ర కృషి సాగిస్తున్నారు.

దేశంలోని స్వతంత్రపార్టీ వ్యక్తులే కాక రైతులు, కార్మికులు, వెనుకబడిన తరగతులవారు మొత్తం స్వాతంత్ర్యాపక్షగల పౌరులు రంగాజీ 69 వ జన్మదినోత్సవాన్ని నవంబరు ఏడు నుంచి 14 వరకు వైభవోపేతంగా జరుపుకొనాలి" అనిరాష్ట్రస్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ గొట్టు లచ్చన్న విజ్ఞప్తి చేశారు.

మద్రాసులో కొత్త అమెరికన్ కాన్సులేట్ - జనరల్ వీరాయ్ మేక్‌పీస్

కాకినాడ లయన్స్ క్లబ్‌చే సమితి ఉత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, అక్టోబరు 29— ఇటీవల కాకినాడ లయన్స్ క్లబ్‌వారు సమితి ఉత్సవాన్ని నిర్వహించారు.

కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణ ప్రధాన అతిథిగా హాజరైనారు.

సభకు కాకినాడ సమితి సభ్యులు శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్‌వంటి సాంఘిక సేవా సంస్థల ఆశయాలు బక్యరాజ్యసమితి ఆశయాలు ఒకటేనని ప్రసంగించారు. అవగాహన దీటి ద్వేషమనివికి శ్రీ కృష్ణన్ అన్నారు.

ఎవరు ప్రపంచ యుద్ధానంతరం వారాంతి సమితి పేరిటగా యుద్ధాలను వ్యతిరేక ప్రాతిపదికపై నిర్వహించింది. నేటి బక్యరాజ్య సమితిలోనూ యుద్ధాలకు వ్యతిరేకంగానే కాకుండా ప్రపంచ శాంతికి సుదృఢత అనే ప్రాతిపదికపై ఎలా నిర్వహించింది అయిన వివరించారు.

సమితి దినాన్ని తూర్పు గోదావరి జిల్లా పరిషత్ జరుపుకొన్నది

శ్రీ పోతుల సుబ్బారావు వివరణ

లయన్స్‌క్లబ్ రజతోత్సవం సందర్భంగా నిర్వహించిన రెండు సేవా పథకాలలోని మొదటిది పూర్తి అయిందని రెండవది పూర్తి కానున్నదని క్లబ్ అధ్యక్షులు శ్రీ పోతుల సుబ్బారావు ఇటీవల ఆర్. ఐ. 316 వ జిల్లా గవర్నర్ శ్రీ సోలి ఎస్ పాస్టీ అధికార పర్యటనపై వచ్చినప్పుడు పేర్కొన్నారు.

సూర్యకళా మందిరాన్ని సౌండ్‌ప్రూఫ్ చేయడానికిగాను లయన్స్‌క్లబ్ పూనుకొన్నదని ఆ పని అప్పుడే పూర్తి అయిందని, రెండవ పథకానికి 545 రూపాయల గడాల స్థలాన్ని శ్రీ మోతా మాణిక్యం విరాళంగా ఇచ్చారని ఆయన అన్నారు.

అమలాపురం, కాకినాడ, కొవ్వూరు, రాజమండ్రి, తణుకు లయన్స్ క్లబ్బుల సమావేశాలలో ఎక్కువమంది హాజరైన క్లబ్‌కు వచ్చే శ్రీపాదరావు కిల్వాడి ఆల్టిమేట్ రోలింగ్ షీల్డ్ కాకినాడ క్లబ్‌కు దక్కింది.

కాకినాడలో చెడుగుడు పోటీలు

వచ్చే నెల 29 వ తేదీ నుంచి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, అక్టోబరు 29— జూనియర్లకు, సీనియర్లకు అఖిల భారత స్థాయిలో చెడుగుడు పోటీలు ఇక్కడ నవంబరు 29 నుంచి జరుగుతాయి.

జూనియర్లకు నాకౌట్ టోర్నమెంటు 29వ తేదీ నుంచి సీనియర్లకు లీగ్ టోర్నమెంటు డిసెంబరు రెండు నుంచి జరుగుతాయి.

ఈ పోటీలు దేశంలోని అన్ని క్లబ్బులు, కాలేజీలు, స్కూళ్ళకు బహిరంగంగా జరుగుతాయి

ఎంట్రీలన్నీ నవంబరు 29 వ తేదీనాటికి చేరాలి.

సీనియర్ పోటీలలో విజేతలకు వెయ్యి రూపాయలు విలువగల రోలింగ్ కప్పును శ్రీ ఎం. చదువాలు బహూకరిస్తారు.

పోటీలలో ఉత్తమ క్రీడాకారునికి పన్నెండు రూపాయల బంగారు పతకాన్ని శ్రీ చదువు వెంకటాచలం బహూకరిస్తారు.

సీనియర్ లీగ్ పోటీలలో విజేతలైన వారికి అరు వందల నగదు బహుమతి. ద్వితీయ స్థానం పొందినవారికి నాలుగు వందలు, తృతీయస్థానానికి మూడువందలు, చతుర్థ స్థానానికి రెండు వందలు, అయిదవ స్థానం పొందినవారికి వంద రూపాయల నగదు బహూకరిస్తారు.

పన్నర్స్‌కు, రన్నర్స్‌కు, ప్రతిక్రీడాకారులకు విడివిడిగా కప్పులు ఇస్తారు.

ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ "డాక్టరు కె. కృష్ణమూర్తి, సెక్రటరీ, శ్రీ కొండా కృష్ణంరాజు అఖిలభారత చెడుగుడుటోర్నమెంట్స్, కృష్ణంరాజు కార్పొరేషన్, కాకినాడ" చిరునామాతో జరపాలి.

ఈ పోటీలను కృష్ణంరాజు కార్పొరేషన్ కాకినాడ వారు నిర్వహిస్తున్నారు.

ఒలింపిక్ బాస్కెట్‌బాల్ పోటీలో అమెరికా విజయం

మెక్సికోసిటీ, అక్టోబర్ 29— ఒలింపిక్ బాస్కెట్‌బాల్ పోటీలలో అమెరికా, యుగోస్లావియా జట్టును 65—50 పాయింట్ల తేడాతో ఓడించి స్వర్ణపతకం సాధించింది.

రష్యా బ్రెజిల్‌ను ఓడించి కాంస్య పతకం పొందగలిగింది.

ఇరానీ ట్రోఫీ మాచ్‌లో రెస్ట్ జట్టు గెలిచే అవకాశాలు

బొంబాయి, అక్టోబర్ 29— ఇరానీ ట్రోఫీ మాచ్‌లో నేటి ఉదయం రెస్ట్‌జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లకు 191 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. బొంబాయి జట్టు ట్రోఫీ విజయసాధనానికి 330 పరుగులు చేయవలసిఉండగా. నేటి లంచ్ వేళకు 43 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది.

బ్రబోర్న్ స్టేడియం పిచ్ బౌలర్లకు అనుకూలంగా మారడంతో నేటి ఆటలో బొంబాయిజట్టు మిశ్రమ ప్రదర్శనకనపడి పడ్డింది.

పిన్న ఉదయం ఆట ప్రారంభంలో బొంబాయి జట్టు స్కోరును పెరగడానికి సుధీర్‌నాయక్, ఉమేష్ కులకర్ణి బాగా రాణించారు. బొంబాయిజట్టు 224 పరుగులు చేసింది.

రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో బొంబాయి బౌలర్లు దిగి మూడు వికెట్లు వోల్కార్ అయిన వికెట్లు తీసుకున్నారు. రెస్ట్ జట్టులోని ప్రముఖ ఆటగాళ్ళు హనుమంతసింగ్ (43) బోర్డే (32) ఖటారీ (11) వెంటవెంటనే అవుట్ అయారు.

స్కోరుబోర్డు: రెస్ట్‌జట్టు మొదట ఇన్నింగ్స్ 341. బొంబాయిజట్టు మొదటి ఇన్నింగ్స్ 224 రెస్ట్‌జట్టు రెండవ ఇన్నింగ్స్ 3. ఆర్. నాగోపాల్ 11. ఆలాల్ 6. హనుమంతసింగ్ 43. బోర్డే 32. ఖటారీ 11 అవుట్ అని 4 ఇంప్లీకేట్ సింహాలీ 41 వెంకటరాఘవన్ 21, గుప్తా (నా. ఔ.) 18. తోషి (నా. ఔ.) 1 ఎక్స్‌ట్రాలు 9. మొత్తం తొమ్మిది వికెట్లు 191 పరుగులుచేసి డిక్లేర్ చేశారు.

వెస్ట్ ఇండీస్-వెస్ట్ ఆస్ట్రేలియా జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్

పెర్త్, (ఆస్ట్రేలియా) అక్టోబర్ 29— ఇక్కడి వర్షిపు ఆస్ట్రేలియా జట్టుకు, వెస్ట్ ఇండీస్ జట్టుకు మధ్య జరగబోయే మొదటి తరగతి క్రికెట్ పోటీలో 21 వీళ్ళ ఆస్ట్రేలియన్ యువకుడు రాస్టీవార్ 100 పరుగులు సాధించాడు.

104 పరుగులు చేసిన తరువాత అతని వికెట్టు వెస్ట్‌ఇండీస్ కెప్టెన్ సోబర్స్ తీసుకున్నారు.

పార్టీ టేబ్ భోజన విరామ సమయానికి స్కోరు వివరాలు: వర్షిపు ఆస్ట్రేలియా 199. 288 వెస్టిండీస్ 261 ఒక వికెట్టు నష్టపోయింది 13 పరుగులు.

ఉత్తర మండలం జూనియర్ ఫుట్‌బాల్ పోటీలు

వారణాసి, అక్టోబరు 29 — ఉత్తర మండలం జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలలో పంజాబు జట్టు హరియానా జట్టును 2—1 గోల్స్ తేడాతో ఓడించింది.

ఈ పోటీలలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హరియానాలు పాల్గొంటున్నాయి.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

మధురపూడి విమానాశ్రయం

పునరుద్ధరణకై ప్రభుత్వానికి రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, అక్టోబరు 29 —

ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరానగల మధురపూడి విమానాశ్రయాన్ని పునరుద్ధరించవలసిందిగా స్థానికపురపాలక సంఘంప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మొన్న చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన జరిగినది.

మధురపూడి విమానాశ్రయాన్ని 1974 వరకు అభివృద్ధి చేయడం జరుగదని పౌర విమానయాన శాఖ డైరెక్టరు వ్రాసిన విషయం పట్ల తమ విచారం వ్యక్తం చేస్తూ, రాజమండ్రిలో సుదీర్ఘ పరిశ్రమలు త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో దృష్ట్యా, తూర్పు గోదావరి జిల్లా ప్రజల అవసరాల దృష్ట్యా మధురపూడిలో విమానాశ్రయాన్ని వెంటనే పునరుద్ధరించి వారానికి మూడు సార్లయినా ఇక్కడి నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బొంబాయి, మద్రాసులకు విమానాలు ఉండేటట్టు ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని, పౌరవిమానయాన శాఖవారిని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

అజెండాలోని మరి 45 ఇతర అంశాలను కూడా కౌన్సిల్‌వారు ఆమోదించి పరిష్కరించారు.

రాజమండ్రి కాంగ్రెసు కార్యవర్గం నియామకం

రాజమండ్రి, అక్టోబరు 29 — పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వాకా అప్పల స్వామి ఈ కింది నూతన కార్యనిర్వాహక వర్గాన్ని ప్రకటించారు: శ్రీ కునుమ నాగన్న, శ్రీ తలా అప్పారావులు—కార్యదర్శులు; శ్రీయుతులు పలుమూరిపోతరాజు, మామిడి అప్పారు, బేరి ముత్యాలరెడ్డి రాయవరపు వెంకట్రావు కాపుమూరి మార్కండేయులు, వేమన సూర్యారావు కార్యనిర్వాహక వర్గం సభ్యులు. జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ క్రొవ్విడి లింగరాజు, శ్రీ మేడూరి సత్యనారాయణ ఎక్స్ అఫిషియో సభ్యులు.

న్యాయవాది కాలధర్మం

రాజమండ్రి, అక్టోబరు 29 —సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ నేతి వెంకట్రామయ్య తమ 86 వ ఏట స్వగృహంలో మొన్న మరణించారు, ఆయనకు నలుగురు కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రు వున్నారు.

లయన్స్ క్లబ్బుల సమావేశం

రాజమండ్రి, అక్టోబరు 29 — రాజమండ్రి-నిడదవోలు లయన్సు క్లబ్బుల సంయుక్త సమావేశం మొన్న ఇక్కడి అప్సర హోటల్‌లో రాజమండ్రి క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ శీతంశెట్టి రామచంద్రరావు అధ్యక్షతన జరిగినవి. అభివృద్ధి చెందే సమాజంలో ఇంజనీరు అనే విషయం గురించి పి. డబ్ల్యు. డి. సూపరింటెండెంటు శ్రీ కె. నాగేశ్వరరావు మాట్లాడారు.

లయన్స్ డిప్యూటీ గవర్నరు డాక్టరు ఎస్. శ్రీనివాసులురెడ్డి, శ్రీయుతులు చిట్టూరి సూర్యచంద్రరావు, పి. కృష్ణంరాజు, పి. ఆది రామయ్య, జనాబ్ మొహమ్మద్. ఎస్. కె. ఎస్. హుస్సేన్, పి. ఆర్. రామప్రసాద్‌లచేత కొత్తసభ్యులుగా ప్రమాణం చేయించారు.

లయన్స్ జోన్ చైర్మన్ డాక్టరు ఎస్. జోగారావు, డాక్టరు వి. వి. ఎస్. రాజు, డాక్టరు వాసిరెడ్డి ప్రభాకరరావు ప్రసంగించారు.

శ్రీ ఎస్. వి. ఎస్. రామమూర్తి వందన సమర్పణం కావించారు.

కాంగ్రెసు నాయకులకు సన్మానం

రాజమండ్రి, అక్టోబరు 29— తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన కాకినాడలోని సభ్యులు శ్రీ ఉండివిల్లి సత్యనారాయణమూర్తి, రాజమండ్రి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ వాకా అప్పలస్వామి, జిల్లా కాంగ్రెసు సభ్యులుగా రాజమండ్రి నుంచి ఎన్నికయిన శ్రీ క్రోవ్విడి లింగరాజు, శ్రీ మేడూరి సత్యనారాయణ గౌరవార్థం మొన్న ఇక్కడ 16 జాతీయ కార్మికసంఘాల వారు ఎన్. టి. జి. ఓ. హోంలో సన్మానసభను ఏర్పాటుచేశారు.

సభకు రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ పలమూర్తి పోతరాజు ప్రారంభోపన్యాసం చేశారు.

శ్రీయుతులు ముమ్మూరి సోమసుందరం, పంచిరాజు చంద్రశేఖరం, కలబరిలి రామారావు, వనం నాగేశ్వరరావు, కె. వి. వెంకటరావు, పాలాటి అప్పారావు, గద్దే సత్యనారాయణ ప్రభృతులు అధికారంలోని కాంగ్రెసు పెద్దలు కార్మికుల సమస్యా పరిష్కారంలో కాంగ్రెసు కార్యకర్తలతో సహకరిస్తే కాంగ్రెసును వదలి వెళ్ళవలసిన పని కార్మికులకు ఉండదని చెప్పారు.

శ్రీ పోతాబత్తుల వెంకట్రావు వందన సమర్పణ కావించారు.

భీమవరం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు మునిసిపల్ సెక్రటరీ వారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని డి. 11.11.1968 వ తేదీ సోమవారం సాయంకాలము గం. 4 ల వరకు భీమవరం పురపాలక సంఘ కార్యాలయము నందు తీసుకొనబడును. అదే రోజు సాయంకాలము గం. 4.30 లకు హాజరుగానున్న టెండరుదారు సమక్షమున పదరు టెండర్లు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు, షెడ్యూల్సు వగైరా ఆఫీసు ఎపిచేయు వేళలలో ప్రతి పనికి రు. 2 లు మునిసిపల్ ప్రెజరీలో డి. 8.11.1968 వ

రాజ్యాంగంలోని ఆస్తిచట్టానికి విపరీతంగా మార్పులు

ప్రభుత్వం చర్యపట్ల భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు విమర్శ

బొంబాయి, అక్టోబర్ 29 —

రాజ్యాంగంలో ఆస్తి చట్టానికి అనేకమైన సవరణలు చేయడం పట్ల భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు చిన్న తీవ్రంగా విమర్శించారు.

ఈ సవరణల వల్ల ప్రభుత్వానికి విశేషాధికారాలు సంక్రమించాయని ఆయన విమర్శించారు.

ఆస్తి హక్కులను గురించి రాజ్యాంగంలో తొలుత సక్రమమైన రీతిలో నిర్వచించడం జరిగిందని, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పించడంతోపాటు, ప్రజల ప్రయోజనాల నిమిత్తం వాటిని చట్టం ద్వారా క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వానికి విస్తృతమైన అధికారాలివ్వడం జరిగిందని శ్రీ కోకా సుబ్బారావు వివరించారు.

అయితే, అట్టి అధికారాలను దుర్వినియోగం చేయడం జరగగూడదని ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్యకు క్రియాత్మకమైన పరిష్కారం అవసరమని శ్రీ కోకా సుబ్బారావు పేర్కొన్నారు.

అనాదిగా వస్తున్న సిద్ధాంతాలను, సాంఘిక సామరస్యానికి మధ్య దానివల్ల విభేదాలు ఏర్పడినాయి. వ్యక్తిగత స్వాతంత్ర్యం హద్దు మీరడానికి దోహదం చేయవచ్చునని, అదే విధంగా సోషలిజం మానవ వ్యక్తిత్వానికే ప్రమాదకారిగా పరిణమించవచ్చునని శ్రీ సుబ్బారావు హెచ్చరించారు.

సవరణ చేసే అధికారం, రాజ్యాంగ రీత్యా లభించిన అధికారం కాదని, అందువల్ల పార్లమెంటు తన సవరణ అధికారాన్ని వినియోగించే విషయంలో సవరణ అధికారం పరిధిని విస్తృతం చేయకూడదని శ్రీ సుబ్బారావు పేర్కొన్నారు.

పార్లమెంటు ప్రమేయం లేకుండా, ప్రాథమిక స్వత్వాలను మన్నించే కోర్టు పరిధిలోనే గరదని అంటే దానికి ప్రతిపాదించ సంకల్పించిన సవరణ పార్లమెంటులో తన శక్తిని మార్పులు చేసే మెజారిటీపై ఆధారపడి వుంటుందని ఆయన వివరించారు.

అస్సాం పునర్నిర్మాణ పథకం

కచార్, మిజో జిల్లాల కాంగ్రెస్ కమిటీల ఆమోదం

షిల్లాంగ్, అక్టోబర్ 29 — అస్సాం పునర్వ్యవస్థీకరణకు కేంద్ర ప్రభుత్వం పథకంపట్ల రెండు రోజులు జరిగి మొన్నటితో ముగిసిన కచార్, మిజో కొండ జిల్లాల కాంగ్రెస్ కమిటీల సభ తన ఆమోదాన్ని తెలియజేసింది. ఆ పథకాన్ని అమలు జరిపి చూడడానికి అఖిలపక్ష కొండజాతుల వక్త నిర్ణయించినందుకు తమ హర్షాన్ని వ్రకటించారు.

ఆ సభకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్‌ఆలీ అధ్యక్షత వహించారు.

బారక్ డాం నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. షిల్లాంగ్‌లో వైద్యకళాశాలను వెంటనే పూర్తిచేయాలని, పరిశ్రమలను అభివృద్ధి చేయాలని, షిల్లాంగ్ నుంచి అయిజాల్‌కు, షిల్లాంగ్ నుంచి ఇంఫాల్‌కు రైలుమార్గాలను వేయాలని, కచార్ జిల్లాలో ప్రస్తుతమున్న రైలు మార్గాన్ని అగర్తల వరకు పొడిగించాలని కోరుతూ కూడా తీర్మానించారు.

మిజో కొండల ప్రాంతంలో శాంతిని త్వరగా పునరుద్ధరించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

కౌలధర్మం

విజయవాడ, అక్టోబరు 29 — ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం తండ్రి శ్రీ పాతూరి బుర్రయ్య తమ 96 వ యేట ఇక్కడి పటమటలో తమ వుత్తరి ఇంట మొన్న రాత్రి కాలధర్మం చెందారు.

ఆయనకు భార్య, అయిదుగురు కుమారులు వున్నారు.

తెనాలి శాఖా పెదపాలెం పంచాయతీ మాజీ ఉపాధ్యక్షులుగా, ఆర్యవైశ్య సమాజం ట్రస్టీగా శ్రీ బుర్రయ్య లోగడ వ్యవహరించారు.

సభలు - సమావేశాలు

విజయవాడ, అక్టోబరు 29 — విజయవాడ జాతీయవీధి ఛాంబర్ వారు 30వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రకాశం రోడ్డులోని మిషన్ కాంపౌండ్ గ్రౌండ్స్‌లో బహిర్యాజ్యసమితి వార్షికోత్సవాలు జరుపుతున్నారు ముఖ్య అతిథి శాసన సభ్యులు డాక్టరు టి. బి. ఎస్, చక్రపతిరావు.

జీపు ప్రమాదం

ఇరువురి మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29 — అదిలాబాద్ జిల్లా నిర్మల్ వద్ద రోడ్డుమీద నడిచి వెడుతున్న ఇద్దరు వ్యక్తులు జీపు ఢీకొనగా మరణించినట్లు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం తెలియజేస్తున్నది.

జీపు డ్రైవరు తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తున్నది.

ప్రమాదానికి గురిఅయినవారిలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా రెండవ వ్యక్తి ఆస్పత్రిలో చనిపోయారు.

పెదరావూరులో ప్రాంతీయ సమగ్రాభివృద్ధి కేంద్రానికి వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రారంభోత్సవంచేసి ప్రసంగిస్తున్న దృశ్యం. సభాధ్యక్షులు మద్యనిషేధ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావును కూడా చిత్రంలో చూడవచ్చు

దేశానికి శ్రీ పి. బ్రహ్మయ్య సేవలు

భట్లపెనుమర్రు సభలో వక్తల అభినుతి

పామర్రు, అక్టోబరు 29 — భార్గవ్ అకౌంటెంట్ శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య భార్గవ్ అకౌంటెంటు సంఘాన్ని నెల కొల్పి, పెక్కు రాష్ట్రాలలో తమ సంస్థ శాఖలను ఏర్పాటుచేసి, యువకులకు అవకాశం కల్పించడం ద్వారా కొన్ని వందల కుటుంబాలకు ఉపాధిని కల్పించారని, దీనుగా పుట్టిన శ్రీ బ్రహ్మయ్య, అడిటరుగా తమ అనుభవాల ద్వారా రైతాంగాన్ని, పారిశ్రామిక, వాణిజ్య రంగాలను ప్రోత్సహించి, దేశ సౌభాగ్యానికి దోహదమయ్యారని మొన్న భట్లపెనుమర్రులో జరిగిన శ్రీ పి బ్రహ్మయ్య షష్టిపూర్తి సభలో కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు వక్కాణించారు.

గ్రామ ప్రజల మేళతాళ వాయిద్యాలతో పుర వీథులలో శ్రీ బ్రహ్మయ్యను వూరేగించారు. శ్రీ చలసాని కృష్ణమూర్తి ఇంట పూజ చేశారు. శ్రీ బ్రహ్మయ్యకు శ్రీ చలసాని వెంకటరత్నం నూతన వస్త్రాలను బహూకరించారు. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో వేదపఠనం జరిగినది.

భట్లపెనుమర్రు పంచాయతీ సర్పంచ్ శ్రీమతి చలసాని అనుసూయాదేవి, పెద నడిగల్లు సర్పంచ్ శ్రీ ఎస్. టి. బ్రహ్మానందం, గుడివాడ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పర్వతనేని బ్రహ్మారావు, సర్వశ్రీ ఏ. తూడయ్య, డాక్టరు వేములపల్లి వెంకటేశ్వరరావు, కె. కోటేశ్వరరావు, డాక్టరు రామయ్య, చెలసాని వెంకట్రాయుడు కొల్లి రామకుమార వర్మ ప్రభృతులు శ్రీ బ్రహ్మయ్య గుణగణాలను, దేశసేవను కొనియాడారు.

కౌలుకు శ్రీ చలసాని కుటుంబరావు శ్రీ బ్రహ్మయ్యకు స్వాగతం పలికి పూలమాలను వేశారు.

శ్రీ బ్రహ్మయ్య తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ చెలసాని కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

ఆచార్య ఎన్.జి.రంగా జన్మదినోత్సవం

వారం రోజులపాటు జరపవలసిందిగా విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 29 — ఆంధ్ర భారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు ఆచార్య ఎన్.జి. రంగాకు వచ్చేనెల నీడవ తేదీతో 68 వెళ్ళి 69 వంచబ్బిరం ప్రవేశిస్తుంది.

ఈ సందర్భంగా ఆచార్యరంగా 69 వ జన్మదినోత్సవాన్ని ఆంధ్రావని అంతటా ఏడునుంచి 14వ తేదీవరకు జరిపవలసినదిగా ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ విజ్ఞప్తి చేసినది.

నవంబరు ఏడవతేదీన ఒంగోలు, ఎమిమిదిన అప్పికట్ల, తొమ్మిది, పదవ తేదీలలో కృష్ణాజిల్లా, 11న పశ్చిమ గోదావరిజిల్లా, 12న తూర్పు గోదావరి, బందరు జిల్లాలు, 13న పశ్చిమగోదావరిజిల్లా, 14వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో రంగా జన్మదినోత్సవాలు జరుగుతాయి.

ఈ కార్యక్రమాలలో రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీయుతులు సుందర సత్యనారాయణ, ఎస్. వీరాచారి, ఏ. కోటేశ్వరరావు, కె. రోశయ్య ప్రభృతులు పాల్గొంటారు.

అంగలూరులో సటుని మృతి

అంగలూరు, అక్టోబరు 29 — ప్రముఖ సటుడు శ్రీ ఉమ్మలేటి అదినారాయణ విన్న కృష్ణాజిల్లా అంగలూరులో మృతిచెందారు.

ఆయన ధృతరాష్ట్రుడు, భీముడు, కాలకౌశికుడు, శాంబవంతుడు మొదలయిన పాత్రలను ధరించి మన్ననలందినవారు.

కేరళలోని అన్ని ప్రాంతాలనుంచి వచ్చిన దాదాపు ఆరు వందల మంది కల్లుదుకాణం కాంట్రాక్టర్లు తమ కోర్కెలను సాధించుకొనడానికి అక్టోబర్ 28 వ తేదీన గవర్నమెంట్ సెక్రటేరియట్ గేటుముందు జైలాయింపు సత్యగ్రహం జరిపినట్టు తిరువేంద్రం వార్త.

దేశానికి శ్రీ పి. బ్రహ్మయ్య సేవలు

భట్లపెనుమర్రు సభలో వక్తల అభినుతి

పామర్రు, అక్టోబరు 29 — భార్గవ్ అకౌంటెంట్ శ్రీ పర్వతనేని బ్రహ్మయ్య భార్గవ్ అకౌంటెంటు సంఘాన్ని నెల కొల్పి, పెక్కు రాష్ట్రాలలో తమ సంస్థ శాఖలను ఏర్పాటుచేసి, యువకులకు అవకాశం కల్పించడం ద్వారా కొన్ని వందల కుటుంబాలకు ఉపాధిని కల్పించారని, దీనుగా పుట్టిన శ్రీ బ్రహ్మయ్య, అడిటరుగా తమ అనుభవాల ద్వారా రైతాంగాన్ని, పారిశ్రామిక, వాణిజ్య రంగాలను ప్రోత్సహించి, దేశ సౌభాగ్యానికి దోహదమయ్యారని మొన్న భట్లపెనుమర్రులో జరిగిన శ్రీ పి బ్రహ్మయ్య షష్టిపూర్తి సభలో కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు వక్కాణించారు.

గ్రామ ప్రజల మేళతాళ వాయిద్యాలతో పుర వీథులలో శ్రీ బ్రహ్మయ్యను వూరేగించారు. శ్రీ చలసాని కృష్ణమూర్తి ఇంట పూజ చేశారు, శ్రీ బ్రహ్మయ్యకు శ్రీ చలసాని వెంకటరత్నం నూతన వస్త్రాలను బహూకరించారు, స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో వేదపఠనం జరిగినది.

భట్లపెనుమర్రు పంచాయతీ సర్పంచ్ శ్రీమతి చలసాని అనుసూయాదేవి, పెద నడిగల్లు సర్పంచ్ శ్రీ ఎస్. టి. బ్రహ్మానందం, గుడివాడ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పర్వతనేని బ్రహ్మారావు, సర్వశ్రీ ఏ. తూడయ్య, డాక్టరు వేములపల్లి వెంకటేశ్వరరావు, కె. కోటేశ్వరరావు, డాక్టరు రామయ్య, చెలసాని వెంకట్రాయుడు కొల్లి రామకుమార వర్మ ప్రభృతులు శ్రీ బ్రహ్మయ్య గుణగణాలను, దేశసేవను కొనియాడారు.

కౌలుకు శ్రీ చలసాని కుటుంబరావు శ్రీ బ్రహ్మయ్యకు స్వాగతం పలికి పూలమాలను వేశారు.

శ్రీ బ్రహ్మయ్య తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ చెలసాని కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

కాగితం మిల్లుల స్థాపన

కేరళ, మధ్యప్రదేశ్‌లలో వీయస్సార్టు ప్రీఇన్‌వెస్ట్‌మెంట్ సర్వేలో వెల్లడి

విశాఖపట్టణం అక్టోబర్ 29 — మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో కాగితం మిల్లుల స్థాపనకు పూర్తి అవకాశాలున్నాయని ఒక్కొక్కటి 30 కోట్ల రూపాయల వ్యయంతో ఈ రాష్ట్రాలలో రెండు మిల్లులు ప్రారంభించవచ్చునని అక్కడి ప్రీఇన్‌వెస్ట్‌మెంట్ సర్వే నాయకుడు డాక్టర్ ఫ్రెడిన్ వెల్లడించారు.

బక్కరాజ్య సమితి నిపుణులు డాక్టర్ ఫ్రెడిన్ ఆయన బృందం తలసి ఇండియాలో 70 వేల దదింపుమైళ్ళ అడవులను సర్వేచేశారు.

అటవీ సంపదను పరిశ్రమలకు వినియోగించడానికి మధ్యప్రదేశ్ కేరళ రాష్ట్రాలు అన్ని విధాల తగివున్నట్టు డాక్టర్ ఫ్రెడిన్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూచెప్పారు.

ఈ సర్వే జరపడానికి రెండున్నర సంవత్సరాలకాలం పట్టింది.

బొంగులో మార్పుచేసిన అనేక రకాల చెక్కలతోకాగితం తయారు చేయవచ్చునని సర్వేవల్ల వెల్లడైనది.

పేడులో లేని కలపను ఉపయోగించి అద్భుత కృషిగా వించిన ఆంధ్రప్రదేశ్‌ను డాక్టర్ ఫ్రెడిన్ అభినందించారు.

భారత్ సేవక్ సమాజ్

విజయవాడ శాఖ సమావేశం

విజయవాడ, అక్టోబరు 28 — స్థానిక భారత్ సేవక్ సమాజ్ కార్యవర్గం సమావేశం చైర్మన్ శ్రీ సుందర కనకారావు అధ్యక్షతన జరిగినది.

వచ్చేనెల 14 వ తేదీన ఈ జిల్లాకు ప్రారంభోత్సవం జరిపించడానికి, భారత్ సేవక్ సమాజ్ వ్యవస్థాపకులైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని కూడా పెద్ద ఎత్తున జరుపడానికి నిర్ణయించారు.

కేరళలో ఫ్రంట్ ప్రభుత్వం వైఫల్యం

ప్రజాసోషలిస్టుల ప్రకటన

తిరువేంద్రం, అక్టోబర్ 29 — కేరళలో ప్రజలకు మేలుచేయడంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనడానికి మార్క్సిస్టుపార్టీ కేంద్ర పరిధిలో అంటోళనను ప్రారంభించినట్టు ప్రజా సోషలిస్టుపార్టీ రాష్ట్ర సంఘం ఆరోపించింది.

మార్క్సిస్టులు ప్రజల ప్రాథమిక సమస్యలను పరిష్కరించడానికి కాక తమ బలాన్ని పెంపొందించుకొనడానికి యత్నిస్తున్నారని కూడా ఈ సంఘం ఆమోదించిన తీర్మానం విమర్శిస్తున్నది.

రాజ్యాంగానికిలోబడి ఎన్నికైన ప్రజలకు మంచి చేయడంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని తీర్మానం పేర్కొన్నది.

ఫ్రంట్ ప్రభుత్వంపట్ల ప్రజల ఆగ్రహాన్ని కేంద్రం వైపు మళ్ళించే దృష్టితో రాష్ట్రంగ సమస్యలపై పోరాటాన్ని సాగించడానికి మార్క్సిస్టులు స్వతంత్రం వస్తారని తీర్మానం ఆరోపించింది.

కేంద్రనాయకులతో శ్రీ జయప్రకాశ్ చర్చలు ముగింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 — కేంద్ర ప్రభుత్వ నాయకులతో ఇటీవలే కాశ్మీర్ సమస్య గురించి అన్నికీలకమైన చర్చలు జరిపిన తర్వాత సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మొన్న రాత్రి ఇక్కడి నుంచి జయలుదేరి వాల్టా వెళ్ళారు.

ఆయన చిన్న కలసుకున్న వారిలో కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ పి వెంకటసుబ్బయ్య, శ్రీ మెహియుద్దీన్ యూరా వున్నారు.

శ్రీ నారాయణ్ నవంబర్ మూడవతేదీన తిరిగి ఢిల్లీ వస్తారు. శ్రీనగర్‌లో ఇటీవలే కేక్ అల్లర్లు ఏర్పాటుచేసిన పదన్ను పలికాలను, కేంద్ర నాయకులతో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జరిపిన చర్చలను సమీక్షించడానికి జరగనున్న ఇండియా-పాకిస్తాన్ సామరస్య బృందం సమావేశంలో ఆయన పాల్గొంటారు.

లడక్ ప్రాంతం అభివృద్ధి కృషి

నాల్గవ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వం 7 కోట్లకు పైగా కేటాయింపు

శ్రీనగర్, అక్టోబరు 29 — లడక్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏడు కోట్ల ఇరవైదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టాలని జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం తలపెట్టింది.

రాష్ట్ర శాసనసభకు చిన్న సమర్పించిన మూసాయిదా ప్రణాళికలో ఈ విషయం తెలియజేశారు. తృతీయ ప్రణాళికలో కంటే ఇది రెట్టింపు మొత్తం. ప్రణాళికావ్యయంలో మూడు శాతంకంటే పైగా ఉంది.

విపణి వీథి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 29 —

వెండి 1 కిలోగ్రాము	555.00
10 గ్రాములు	5.60

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	400.00
పాలకొల్లులో	3900.0
అమలాపురంలో	3800.0

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల 100 కి.గ్రా.	51.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుపట్ల	105.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	110.00
మినుములు	118.00
పెసలు	103.00
శనగలు	96.00
వేడుశనగ నూనె	879.20

మద్రాసు

మద్రాసు, అక్టోబరు 29 — (టిపెనింగ్)

వేడుశనగపప్పు	146.00
వేడుశనగ నూనె	380.00
వేడుశనగ పిండి	42.00
అముదం నూనె	275.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, అక్టోబర్ 29 — శ్రీ కె. జయప్రకాష్ రావ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	104.00 110.00
బుప్పి జొన్నలు	52.00 60.00
ఎర్ర జొన్నలు	63.00 66.00
ఉల్లిగడ్డలు	45.00 51.00
గోధుమలు (వర్జితి)	135.00 140.00
మక్క గోధుమలు	— —
కుసుమలు	90.00 92.00
నువ్వులు	174.00 186.00
ఇలాతిలులు(పెద్దవి)	200.00 205.00
అముదాలు	110.00 111.00
ప్రత్తి గింజలు	65.00 180.00
పెద్ద కందిపప్పు	165.00 170.00
చిన్న కందిపప్పు	140.00 150.00
మినపప్పు	144.00 145.00
పెసరపప్పు	140.00 145.00
శనగపప్పు	100.00 106.00
వేరిశనగ పప్పు	140.00 162.00
ధనియాలు	100.00 130.00
ఇలాతికాయ (కొత్తది)	85.00 107.00
పసుపు	425.00 430.00
కందులు	115.00 116.00
చిన్న కందులు	110.00 112.00
ఎర్ర కందులు	105.00 106.00
పెసలు	108.00 110.00
మినుములు	95.00 102.00
శనగలు	85.00 90.00
ఉలవలు (నల్లవి)	100.00 104.00
బెల్లం	114.00 145.00
నల్లజీలకర్ర	70.00 72.00
జీలకర్ర	59.00 60.00
మొక్క జొన్నలు	50.00 55.00
మిరపకాయలు	150.00 230.00
చింతపండు	125.00 210.00

ప్రాంతీయ భాషలలోని ఉత్తమ సాహిత్యానికి హిందీ అనువాదం

శ్రీ ఎల్. ఎన్. గుప్తా సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 29 — ప్రాంతీయ భాషలలోని ఉత్తమ సాహిత్యాన్ని హిందీలోనికి అనువదించాలని శ్రీ ఎల్. ఎన్. గుప్తా సూచించారు.

ఆంధ్ర విశ్వ సాహితీవారు ప్రచురించిన హిందీ కథానికల సంకలనానికి ఇక్కడి వై. ఎమ్ సి ఎ. హాలులో ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఒక సాహిత్యం అభివృద్ధి దాని అనువాదంపై కూడా కొంతవరకు ఆధారపడి వుంటుందని సాహితీ సందేశం ప్రతి వ్యక్తికి అందేట్టుగా పనిచేయాలని ఆయన చెప్పారు.

న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే సభకు అధ్యక్షత వహిస్తూ ఆంధ్రవిశ్వ సాహితి "యూనివర్సిటీ" ద్వారా ఎంతోమంది పని చేస్తున్నదని తెలియజేశారు.

ఆంధ్రవిశ్వ సాహితిలో ఇంగ్లీషులో కథానికా, కవితా సంకలనాలు తీసుకరావాలని కూడా ప్రయత్నిస్తున్నదని అధ్యక్షులు శ్రీ పోతురాజు నాంబేశ్వరరావు చెప్పారు. ఆధునిక సాహిత్య చరిత్ర తయారు చేయబడుతున్నదని ఆయన చెప్పారు.

డాక్టర్ భీమసేన్ నిర్మల్ గ్రంథాన్ని సభికులకు పరిచయం చేసి, రచయితల గురించి, అనువాదకుల వివరించారు.

శ్రీ గోపాలరావు ఎక్బోటే గ్రంథాలను రచయితలకు, అనువాదకులకు బహూకరించారు.

శ్రీ కె. మల్లికార్జునరావు వందనసమర్పణ కావించారు.

వీటిపారుదల పథకానికి గంగారాం ప్రజల విరాళం

ఇమ్మం, అక్టోబరు 29 — ఇమ్మం జిల్లా నుదిమెల్ల సమితి గంగారాం గ్రామంలో రుక్మిణమ్మకుంట ఏర్పాటుకుగాను ఆ గ్రామ రైతులు విరాళాలను ఆరువేల 750 రూపాయలు వేశారుంటారు.

రుక్మిణమ్మకుంట నీటి వనరును జిల్లా అభివృద్ధి పథకంకింద చేపడతారు. ఈ పథకానికి 13 వేల అయిదు వందలు ఖర్చు అవుతుందని అంచనా.

పథకం పూర్తి అయిన తరువాత 25 ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోనికి వస్తుంది.

బందరు : కృష్ణాజిల్లా మొవ్వ పంచాయతీసమితి కూచిపూడి వెంటరులో వార్లపూడి, పెదపూడి, కూచిపూడి పెదసన గిల్లు గ్రామాలకు చెందిన పురప్రముఖులు, విద్యావేత్తలు, యువకుల సౌజన్యంతో సమితి ఆసంబంధరాజావారి అధ్వర్యాన అజాద్ హింద్ ప్రభుత్వస్థాపన రజతోత్సవ కార్యక్రమాలను జరిపారు.

సభకు శ్రీ లింగం వాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆన సంబంధరాజా సహాయాధికారి శ్రీ బి. ఆర్థర్‌పాల్ రజతోత్సవం పరిస్థితిని వివరించారు. సభలో శ్రీయుతులు డి పూర్ణచంద్రరావు, ఎం. బి. సుబ్బారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు ఉపన్యసించారు.



వ్యవసాయోత్పత్తి మన ప్రథమ కర్తవ్యము

అధిక వ్యవసాయోత్పత్తికి ఇప్పుడున్న ప్రాముఖ్యత మరెప్పుడూ ఉండలేదు. వ్యవసాయదారునకు బ్యాంకు పరపతి కూడా ఎక్కువగా పుట్టవలసిన రోజులివి.

పంటలు బాగా పండాలంటే మంచి విత్తనములు వాడాలి. ఎరువులు పుష్కలంగా వెయ్యాలి. ఆధునిక వ్యవసాయ పనిముట్లను వాడాలి. వీటిని కొనగలందులకు వీలైనంతవరకు మేము ఋణములు ఇవ్వగలము.

ఇతర వివరములు మాకు వ్రాసి తెలుగొనవచ్చును.

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్,
(స్నేహపూర్వకమైన సేవచేయు సంస్థ)
బ్రాంచీలు : 119 కె. గోపాల్ రావు, చైర్మన్.

Printed and Published by K. L. N. Prasad
Andhra Printers Ltd., Vijayawad-2.
Editor: Narla Venkateswara Rao.